ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఘ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 19 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 28 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### ఓటుకు నోటు కేసువిచారణ
## జూలైకి వాయిదా



• 2లో

### ఎన్నికల వేళ రేవంత్..
# కీలక నిర్ణయం

### నేరుగా రంగంలోకి..!!



**హైదరాబాద్, ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో ఎంపీ ఎన్నికల పోరు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన రేవంత్..పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని ప్రయత్నిస్తున్నారు. 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. అటు బీజేపీ, బీఆర్ఎస్ మెజార్టీ సీట్లు సాధించాలని భావిస్తోంది. త్రిముఖ పోరులో తమకు కలిసి వస్తుందని బీఆర్ఎస్ లెక్కలు వేస్తోంది. బీఆర్ఎస్ బలహీనపడిందని..తామే ఎక్కువ సీట్లు గెలుస్తామని బీజేపీ అంచనా వేస్తోంది. రేవంత్ ప్రచారం తెలంగాణ ముఖ్యమంత్రిగా..కాంగ్రెస్ పీసీసీ చీఫ్ గా రేవంత్ కు పార్లమెంట్ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. మెజార్టీ సీట్లు సాధించి పార్టీ నాయకత్వం తనకు అప్పగించిన టాస్క్ పూర్తి చేయాలని భావిస్తున్నారు. అభ్యర్దుల ఎంపిక విషయంలోనూ రేవంత్ ఛాయిస్ కే పార్టీ నాయకత్వం ప్రాధాన్యత ఇచ్చింది. మరో మూడు స్థానాలకు కాంగ్రెస్ తమ అభ్యర్దులను ఖరారు చేయాల్సి ఉంది. ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ స్థానాలకు అభ్యర్దలను ఈ రోజు లేదా రేపు ప్రకటిస్తారని చెబుతున్నారు. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు %వాశీని ాఖఎష్ఘు జుశ్రీవష్ఙఅశీఅ% 2024: నేడే తొలి దశ పోలింగ్, 102 స్థానాల్లో ఎన్నికలకు సర్వం

మిగతా 2లో..


### కనులపండువగా శ్రీరామ
## మహాపట్టాభిషేకం



**భద్రాచలం, ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**

దక్షిణ అయోధ్యాపురిగా పేరుగాంచిన భద్రగిరిలో పట్టాభిషిక్తుడైన శ్రీరాముడు రాజాధిరాజుగా దర్శనమిచ్చాడు. స్వర్ణ ఛత్రం, పసిడి పాదుక, రాజదండం, రాజముద్ర, వజ్రకిరీటాలతో స్వర్ణ సింహాసనంపై కొలువుదీరిన జగదాభిరాముడు రారాజుగా దర్శనమివ్వడంతో భక్తుల జయజయధ్వానాలతో మిథిలా సామ్రాజ్యం (స్టేడియం) మార్మోగింది. భద్రాద్రి రాముడికి మహా పట్టాభిషేకం గురువారం మిథిలా స్టేడియంలో అత్యంత వైభవంగా జరిగింది.

మిగతా 2లో..



## పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికలు

**రాష్ట్రంలో 3,31,48,527 మంది ఓటర్లు, 35,356 పోలింగ్‌స్టేషన్లు**
**160 కంపెనీల కేంద్ర బలగాలు**
**60 మంది అబ్జర్వర్ల నియామకం**
**తొలిరోజు 42 మంది నామినేషన్లు**
**సీఈవో వికాస్‌రాజ్**



**హైదరాబాద్, ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 25న మధ్యాహ్నం 3 గంటలలోపు నామినేషన్లను స్వీకరిస్తారని, 26 నుంచి స్క్రూటినీ మొదలవుతుందని,

మిగతా 2లో..

## ఆ కారణంతోనే కేసులో ఇరికించారు..

### కవిత అరెస్టుపై కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు ముమ్మాటికీ అక్రమం అని పార్టీ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే కవితను అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.
గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి కూల్చేందుకు బీఎల్ సంతోష్ ప్రయత్నించాడని కేసీఆర్ తెలిపారు. బీఎల్ సంతోష్‌పై కేసు నమోదు చేసి ఆయనకు నోటీసులు పంపామని కేసీఆర్ గుర్తు చేశారు. బీజేపీ కేంద్ర కార్యాలయానికి రాష్ట్ర పోలీసులు వెళ్లారని తెలిపారు. ఈ క్రమంలోనే దుర్మార్గుడైన మోదీ.. బీఆర్ఎస్‌పై కక్ష కట్టారు. కవితపై ఎలాంటి కేసు లేదు.. కక్ష కట్టి అరెస్టు చేశారు. అందుకే కవితను కుట్రపూరితంగా మనీలాండరింగ్ కేసులో ఇరికించారని కేసీఆర్ స్పష్టం చేశారు.



### తెలంగాణలోకి
## ఏనుగుల మంద ?



• 2లో

### ఎమ్మెల్యే రాజా సింగ్ పై
## కేసు నమోదు



• 2లో

## తొలిదశ పోలింగ్‌కు సర్వం సిద్ధం


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**

సార్వత్రిక ఎన్నికల తొలిదశ పోలింగ్ శుక్రవారం ప్రారంభం కానుంది. అందుకు కేంద్ర ఎన్నికల సంఘం స్వరం సిద్ధం చేసినట్లు ప్రకటించింది. ఈ తొలి దశ పోలింగ్‌లో 16.63 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపింది. అందులో 8.4 కోట్ల మంది పురుషులు కాగా, 8.23 కోట్ల మంది స్త్రీలు ఉన్నారని వివరించింది. అయితే 35.67 లక్షల మంది తొలిసారి తమ ఓటు హక్కు వినియోగించనున్నారని పేర్కొంది. ఈ దశలో మొత్తం 1.87 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు విశదీకరించింది. ఈ తొలి దశలో పోలింగ్ ప్రక్రియ కోసం 18 లక్షల మంది సిబ్బంది

మిగతా 2లో..



### మోదీకి మళ్లీ ప్రధానిగా
### అవకాశం ఇవ్వండి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**

ప్రధానిగా నరేంద్ర మోదీకి మూడోసారి అవకాశం ఇస్తే.. ఒకటి రెండేళ్లలో దేశంలో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. గురువారం ఓ మీడియా చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో తాజాగా భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్‌లో 29 మంది నక్సలైట్లు మరణించారని తెలిపారు. అందులో నక్సలైట్ల నాయకులు సైతం ఉన్నారని గుర్తు చేశారు.

మిగతా 2లో..

# పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికలు

29లోపు నామినేషన్ విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు.
మే 13న పోలింగ్, జూన్ 4న ఫలితాలు వెల్లడవుతాయని వివరించారు. తొలిరోజైన గురువారం 42 మంది అభ్యర్థులు 48 నామినేషన్లను దాఖలు చేశారని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 35,356 పోలింగ్ స్టేషన్లలో 3,31,48,527 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఓటర్లలో 1,64,88,170 పురుషులు, 1,66,57,605 మహిళలు ఉన్నారని, లింగ నిష్పత్తి 1,010గా నమోదైనట్టు తెలిపారు.

రాష్ట్రంలో 18-19 ఏండ్ల యువ ఓటర్లు 9,01,942 మంది, 1,93, 641 మంది సీనియర్ ఓటర్లు ఉన్నారని వివరించారు. ఏప్రిల్ 25 నాటికి యువ ఓటర్ల సంఖ్యలో పెరుగుదల లేదా తగ్గుదల ఉండొచ్చని తెలిపారు. ప్రతి ఇంట్లో ఆరుకంటే ఎక్కువ ఓట్లు ఉన్న ఇండ్లకు వెళ్లి 3.87 లక్షల మంది ఓట్లను పరిశీలించామని, కొన్నిచోట్ల చిరునామా సరిగా లేవని గుర్తించనట్టు తెలిపారు. ఇప్పటికే మొదటి లెవల్ పరిశీలన పూర్తయిందని, మొదటి దశలో నిర్దేశించిన ప్రాంతాలకు ఈవీఎంలను తరలిస్తున్నారని, బ్యాటరీలు, సీల్స్, పేపర్‌రోల్స్ అన్నీ సరఫరా చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నాటి నుంచి గురువారం మధ్యాహ్నం వరకు రూ.136.7 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, బంగారం, ఇతర ఉచితాలు పట్టుబడినట్టు వెల్లడించారు.

భారీ భద్రతా బలగాలు
తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల కోసం 160 కంపెనీల సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌ను కేంద్ర ఎన్నికల సంఘం కేటాయించిందని వికాస్‌రాజ్ తెలిపారు. వీటిల్లో 60 కంపెనీలు ఇప్పటికే తెలంగాణకు వచ్చాయని, 100 కంపెనీల బలగాలు రావాల్సి ఉన్నదని చెప్పారు. వీటికి తోడు సరిహద్దు రాష్ట్రాల నుంచి 20 వేల మంది పోలీసులను తీసుకుంటామని, మరో 60 వేల మంది ఇతర పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొంటారని వెల్లడించారు.

4,099 కోడ్ ఉల్లంఘన కేసులు
రాష్ట్రంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ)ని ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని వికాస్‌రాజ్ తెలిపారు. ఇప్పటివరకు ఎంసీసీ కింద 4,099 ఎఫ్ఐఆర్‌లు ఐపీసీ, ఎక్సైజ్ యాక్ట్ ద్వారా నమోదు చేశామని వెల్లడించారు. ఎంసీసీ ఉల్లంఘనపై కేసీఆర్ రాసిన లేఖను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపామని, వారే దానిపై తుది నిర్ణయం తీసుకుంటారని వికాస్‌రాజ్ వెల్లడించారు. సివిజల్ ద్వారా 877, టోల్ ఫ్రీ నంబర్ 1950 ద్వారా 230 ఫిర్యాదులు వచ్చాయని వివరించారు.

ఓటర్లకు 'వేసవి' సదుపాయాలు
వేసవి దృష్ట్యా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్టు వికాస్‌రాజ్ తెలిపారు. తాగునీరు, కుర్చీలు, టెంట్లు వేయాలని చెప్పారు. 26 నుంచి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

మొదటిరోజు 42 మంది అభ్యర్థుల నామినేషన్
లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రారంభమైన మొదటిరోజే 42 మంది అభ్యర్థులు 48 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. అత్యధికంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో 8 మంది, నల్లగొండ, మెదక్, పెద్దపల్లి నియోజకవర్గాల్లో 4 చొప్పున, భువనగిరి, వరంగల్, చేవేళ్లలో ముగ్గురు చొప్పున, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్‌లో ఇద్దరు చొప్పున, ఖమ్మం, మహబూబాబా ద్, జహీరాబాద్‌లో ఒక్కొక్కరు నామినేషన్లు దాఖలు చేశారు.

# తొలిదశ పోలింగ్‌కు సర్వం సిద్ధం

సేవల వినియోగించుకొంటున్నట్లు తెలిపింది. ఈ దశలో మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుందంది. అందులో 1,625 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు స్పష్టం చేసింది. వారిలో 1,491 మంది పురుషులు కాగా 134 మంది మహిళలు ఉన్నట్లు వివరించింది. ఇక ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం 41 హెలికాప్టర్లు, 8 ప్రత్యేక రైళ్లు, సుమారు లక్ష వాహనాలు వినియోగిస్తున్నట్లు తెలిపింది.
ఈ తొలి దశ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా నిర్వహించేందుకు షటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు వివరించింది. అందుకోసం కేంద్ర బలగాలను మోహరిస్తున్నట్లు స్పష్టం చేసింది. 50 శాతం కంటే అధికంగా పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ చేయడంతోపాటు అన్ని పోలింగ్ స్టేషన్‌లలో మైక్రో అబ్జర్వర్‌లను నియామించానట్లు తెలిపింది.
ఈ దశ పోలింగ్ కోసం మొత్తం 361 పరిశీలకులను నియమించామని చెప్పింది. అలాగే 127 మంది సాధారణ పరిశీలకులు, 67 మంది పోలీసు పరిశీలకులు, 167 మంది వ్యయ పరిశీలకులను నియమించినట్లు ఈసీ ప్రకటించింది. ఇక 4,627 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 5,208 స్టాటిస్టిక్స్ సర్వైలెన్స్ టీమ్‌లు, 2,028 వీడియో సర్వైలెన్స్ టీమ్‌లు, 1,255 వీడియో వ్యూయింగ్ టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు ఈసీ వివరించింది.
ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను కఠినంగా నియంత్రిస్తున్నట్లు ప్రకటించింది. ఆ క్రమంలో వేగంగా స్పందించేందుకు 24 గంటలూ ఈ బృందాలు నిఘా ఉంచుతయని తెలిపింది. 1,374 అంతర్ రాష్ట్ర, 162 అంతర్జాతీయ సరిహద్దు చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీల కోసం ప్రత్యేక బృందాలు నియమించామని వివరించింది. మద్యం, మాదకద్రవ్యాలు, నగదు, ఉచితాల అక్రమ ప్రవాహ నివారణ కోసమే ఈ భద్రత చర్యలు చేపట్టిన ఈసీ విశదీకరించింది. అలాగే సముద్ర, వాయు మార్గాల్లోపై కూడా గట్టి నిఘా ఉంచామని తెలిపింది.
85 ఏళ్ళు దాటిన 14.14 లక్షల మంది వృద్ధులు, 13.89 లక్షల మంది వికలాంగులు.. వారికి సౌకర్యం ఉన్న చోట ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల సంఘం వివరించింది. 102 లోకసభ నియోజకవర్గాల పరిధిలో అయిదువేలకుపైగా పోలింగ్ కేంద్రాల్లో పూర్తిగా మహిళా అధికారులే విధులు నిర్వహిస్తున్నారని చెప్పింది.
సుమారు వెయ్యి పోలింగ్ కేంద్రాలను వికలాంగులు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ తొలి దశలో 102 లోకసభా నియోజకవర్గాలతో పాటు అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లోని 92 అసెంబ్లీ స్థానాలకు సైతం ఎన్నికలు జరగుతున్నాయంది. ఇక 102 స్థానాల్లో 73 జనరల్, 11 ఎస్టీ, 18 ఎస్సీ నియోజకవర్గాలు ఉన్నాయని ఎన్నికల సంఘం వివరించింది.

# 106 ఎకరాలు అటవీశాఖదే.. 39 ఏండ్లకు సుప్రీం తీర్పు

భూపాలపల్లి : జయశంకర్ జిల్లా భూపాలపల్లి పట్టణంలోని కొంపల్లి గ్రామశివారులో సర్వేనెంబర్ 171లో గల 106-34 ఎకరాలు అటవీ శాఖకు చెందినదే అని భూపాలపల్లి డిఎఫ్ఓ వసంత ప్రభన్యూస్‌కు తెలిపారు. ఇట్టి భూమిపై గల కేసులో సుప్రీంకోర్టు (గురువారం) తీర్పును వెలువరించిందన్నారు. సర్వే నెంబర్ 171 కొంపల్లిశివారులో గల అటవీ భూమి పూర్తిగా అటవీశాఖకు చెందుతుంది అని సుప్రీంకోర్టు తన తీర్పులో నిర్ధారించిందన్నారు.
ఈ కేసులో ఫిబ్రవరి నెలలో వాదనలు ముగియగా, సుప్రీంకోర్టు గురువారం తీర్పును వెలువరించింది. సరేనెంబర్ 171లో గల 106-34 ఎకరాల భూమిపై మహ్మద్ అబ్దుల్ ఖాసిం అనే వ్యక్తి హక్కును కోరుతూ 1985లో వరంగల్ డిస్ట్రిక్ట్ కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. ఈ కేసులో తీర్పు 1994లో అటవీ శాఖకు అనుకూలంగా వెలువడగా, సదరు వ్యక్తి హైకోర్టులో పిటిషన్ 1994లో వేయడం జరిగిందన్నారు.

ఈ అప్పీల్ పిటిషన్ పై 2018లో హైకోర్టు అటవీశాఖకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ తీర్పుపై మహ్మద్ అబ్దుల్ ఖాసిం రివ్యూ పిటిషన్ ను హైకోర్ట్ లో దాఖలు చేయగా మార్చి 2021 లో హైకోర్టు సదరు 106 ఎకరాల అటవీ భూమి మహ్మద్ అబ్దుల్ ఖాసింకు చెందునని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ తీర్పుపై అటవీశాఖ మే 2021లో సుప్రీంకోర్టులో స్పెషల్ లీవు పిటిషన్ ను ఫైల్ చేసింది.

ఫిబ్రవరి 2024 లో ఇట్టి స్పెషల్ లీవ్ పిటిషన్ పై వాదనలు విన్న ఇద్దరు జడ్జిల ధర్మాసనం గురువారం తీర్పును వెలువరించిందని తెలిపారు. ఈ తీర్పులో సదరు 106 ఎకరాల భూమి అటవీశాఖకే చెందునని ధర్మాసనం స్పష్టం చేసింది. అంతేకాకుండా ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా అఫిడవిట్ లను దాఖలు చేసిన అధికారులపై ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకొనవలసిందిగా ధర్మాసనం రాష్ట్ర ప్రభుతాన్ని కోరింది.

ధర్మాసనం తన తీర్పులో హైకోర్టు తన పరిధిని దాటి వ్యవహరించి, కనీసం తనదిగా నిరూపించుకోలేని వ్యక్తికి, 106 ఎకరాల అటవీ భూమిని గిఫ్టుగా ఇచ్చిందని పేర్కొంది. ఈ కేసులో అటవీశాఖ తరఫున ఐశ్వర్య భాటి, అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా, శ్రావణ్ కుమార్, ఏఓఆర్, మహ్మద్




అబ్దుల్ ఖాసిం తరపున నీరజ్ కిషన్ కేల్, సీనియర్ అడ్వకేట్, ఎల్.నరసింహ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ లు వాదించారు.

%ఈ కేసులో సుప్రీంకోర్టులో వాదనలు జరిగే సందర్భంగా అటవీశాఖ అట్టి భూములు అటవీశాఖకే చెందునని వాదించగా, రెవెన్యూ డిపార్ట్మెరట్ మాత్రం అట్టి 106 ఎకరాలపై ప్రైవేటు వ్యక్తికే హక్కులు కలవని అఫిడవిట్ దాఖలు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి రెండు ప్రభుత్వ శాఖలు విభిన్న వాదనలు వినిపించడంతో సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒకే వాదనను దాఖలు చేయవలసిందిగా చీఫ్ సెక్రటరీని గత అక్టోబర్ లో సుప్రీంకోర్టు ఆదేశించింది.
రాష్ట్ర ప్రభుత్వం తరఫున చీఫ్ సెక్రటరీ దాఖలు చేసిన అఫిడవిట్ లో సదరు 106 ఎకరాల అటవీ భూమిగా రాష్ట్ర ప్రభుత్వం పేర్కొనడంతో అట్టి వాదనను సుప్రీంకోర్టు తన తీర్పుతో సమర్ధించి 106 ఎకరాల అటవీ భూమిగా గుర్తిస్తూ తీర్పును వెలువరించిందని భూపాలపల్లి డీఎఫ్‌వో వసంత తెలిపారు.

# తొలి రోజునే పలువురు బిజెపి అభ్యర్థుల నామినేషన్

**మల్కాజిగిరిలో ఈటల**
**ముందుగా కట్టమైసమ్మ ఆలయంలో పూజలు**
**ర్యాలీగా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి**
**ఈటల గెలుపు ఖాయమన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**
**కాంగ్రెస్, బీఆర్ ఎస్ ను చిత్తుగా ఓడించాలని ఈటల పిలుపు**
**మహబూబ్ నగర్ లో డి కె అరుణ**
**నాగర్ కర్నూలులో పి రాములు**
**మెదక్ లో రఘునందన్**
**నల్గొండలో శానంపూడిల నామినేషన్స్**

మేడ్చల్ : ఎవరూ ఊహించని రీతిలో అత్యధిక స్థానాల్లో బీజేపీ విజయం సాధించబోతోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తాము ఎవరికీ బీ టీం కాదని చెప్పారు. ఈ విషయంలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, మల్కాజిగిరి భాజపా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో 12కు పైగా స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
ఈటలను గెలిపిద్దాం..
రాజకీయంగా ఈటల అనేక ఉద్యమాలు చేశారని.. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని చెప్పారు. మల్కాజిగిరిలో ఆయన్ను గెలిపిద్దామని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఐకమత్యంతో పనిచేయాలని కార్యకర్తలు, నేతలకు పిలుపునిచ్చారు. నామినేషన్ వేసిన తర్వాత డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని అధిష్ఠానం సూచించిందని.. కేడర్ అంతా ప్రచారంలో పాల్గొనాలన్నారు. ఇప్పటి వరకు దేశానికి ఏం చేశాం.. ఏం చేయబోతున్నామనేది ప్రజలకు వివరించాలని చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక కూడా కీలకమని.. అక్కడ పార్టీ అభ్యర్థి వంశ



తిలక్‌ను గెలిపించాలని కోరారు. మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని.. ఈ విషయంలో తనకు పూర్తి విశ్వాసముందన్నారు. కాంగ్రెస్ ఏం చేసినా తమ గెలుపును ఆపలేదని చెప్పారు.
ఆ పార్టీలకు డిపాజిట్ గల్లంతే : ఈటెల

కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు డిపాజిట్ దక్కకుండా చేయాలని ఈటల ఓటర్లను కోరారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో ఆర్ఓ గౌతం పొట్రు కు నేడు తన నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఈటల మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ బాటలోనే పయనిస్తున్నారన్నారని విమర్శించారు. ప్రజల నుంచి మోదీకి మంచి స్పందన వస్తుందని, అనేక వర్గాల ప్రజలు, సంఘాలు మరొక సారి మోడీని గెలిపించేందుకు మద్దతు ప్రకటిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ముస్లిం మహిళలు కూడా మోదీకి పెద్ద ఎత్తున మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. మోదీ వచ్చిన తర్వాతే దేశానికి ప్రపంచ వ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు పెరిగాయన్నారు.
కట్ట మైసమ్మ ఆలయంలో పూజలు
అంతకుముందు ఈటల తన నామినేషన్ పత్రాలను ఆయన సతీమణి జమునతో కలిసి శామీర్ పేట్ కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వీరేందర్ గౌడ్,



మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శిల్పా రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, సామ రంగారెడ్డి , కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, బాషా, ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు
డీకే అరుణ, రఘునందన్ నామినేషన్
తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. తొలి రోజు బీజేపీ అభ్యర్థులు రఘునందన్ రావు, డీకే అరుణ లు నామినేషన్ దాఖలు చేశారు. మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణ, మెదక్ ఎంపీ అభ్యర్థిగా రఘునందన్ రావు నామినేషన్ వేశారు. ఆలయాల్లో పూజలు చేసిన అనంతరం ర్యాలీగా వెళ్లి ఆయా జిల్లాల కలెక్టరేట్ లలో రిటర్నింగ్ అధికారులకు తమ నామినేషన్ పత్రాలు అందజేశారు. ఇక కరీంనగర్ లోక్ సభ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థి కోట శ్యాం కుమార్, నిజామాబాద్ లోక్ సభ స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుడు రాపెల్లి సత్య నారాయణలు నామినేషన్ దాఖలు చేశారు.
నాగర్ కర్నూలు బిజెపి అభ్యర్థి
అలాగే నాగర్ కర్నూల్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి పి.రాములు, నల్గొండ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి లు నామినేషన్లు దాఖలు చేశారు. భువనగిరి స్థానానికి ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు.

## ఎన్నికల వేళ రేవంత్.. కీలక నిర్ణయం

సిద్ధం రేవంత్ బాధ్యతలు తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి పార్టీ నాయకత్వం వస్తున్నట్లు సమాచారం. ఈ సమయంలోనే రేవంత్ ప్రచార షెడ్యూల్ ఖరారైంది.రేపు (19వ తేదీ) నుంచి రేవంత్ నియోజకవర్గాల వారీగా ప్రచార షెడ్యూల్ ఫిక్స్ అయింది. రేపు సీఎం రేవంత్ మహబూబ్‌నగర్‌లో వంశీచందర్‌రెడ్డి నామినేషన్‌కు హాజరు కానున్నారు. రేపు సాయంత్రం మహబూబాబాద్ బహిరంగ సభకు రేవంత్ హాజరు కానున్నారు. 20న మెదక్ అభ్యర్థి నీలం మధు నామినేషన్‌కు రేవంత్ హాజరవుతారు. 20న సాయంత్రం కర్ణాటక ప్రచారంలో పాల్గొనేందుకు రేవంత్ వెళ్లనున్నారు. హొరా హొరీ సమరం అక్కడ తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో రేవంత్ ప్రచారం చేయనున్నారు. 21న భువనగిరిలో చామల కిరణకుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి రేవంత్ హాజరయ్యేలా షెడ్యూల్ ఖరారు చేసారు. 22న ఉదయం ఆదిలాబాద్ సభలో పాల్గొననున్న సీఎం...23న నాగర్‌కర్నూల్‌లో బహిరంగ సభలో పాల్గొంటారు. 24న ఉదయం జహీరాబాద్, సాయంత్రం వరంగల్ సభకు రేవంత్ హాజరవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. అటు కేసీఆర్ తన ప్రచార సభల్లో రేవంత్ ను టార్గెట్ చేస్తుండటంతో..రేవంత్ ఎన్నికల ప్రసంగాల పై ఆసక్తి కొనసాగుతోంది.

### ఓటుకు నోటు కేసువిచారణ

## జులైకి వాయిదా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**
సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణకు వచ్చింది. విచారణ జరిపిన జస్టిస్ ఎంఎం సుందరేశ్, ఎస్వీ ఎన్ భట్టిల ధర్మాసనాన్ని కేసులో తగిన సమాచారం ఇచ్చేందుకు సమయం కావాలని కోరారు తెలంగాణ ప్రభుత్వ తరపు న్యాయవాది. అటు వేసవి సెలవుల తరువాత విచారణ జరపాలని కోరారు చంద్రబాబు తరపు న్యాయవాది సిద్దార్థ లూత్రా అభ్యర్థించారు..
2015లో జరిగిన వ్యవహారం అని ఏళ్ళ తరబడి కేసు పెండింగ్ లో ఉందని కోర్టుకు తెలిపారు మంగళగిరి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తరపు న్యాయవాది. అన్ని వాదనలు విన్న ధర్మాసనం కేసును జులై 24కి వాయిదా వేసింది.

## కనులపండువగా శ్రీరామ మహాపట్టాభిషేకం

ఈ సందర్భంగా భద్రాచలం దేవస్థానం వైదిక సిబ్బంది గోదావరి జలాలతో తీర్థప్రోక్షణ చేశారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాద్రిలో సీతారాముల కల్యాణం జరిగిన మరుసటి రోజు శ్రీరాముడికి మహాపట్టాభిషేకం నిర్వహించడం ఆనవాయితీ.
బుధవారం జరిగిన కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హాజరై స్వామివారు, సీతమ్మతల్లికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మహా పట్టాభిషేకానికి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ హాజరై రామయ్యకు పట్టువస్త్రాలను సమర్పించారు. గవర్నర్‌కు భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక, రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పీ రోహిత్‌రాజ్, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, ఈవో రమాదేవి ఘనస్వాగతం పలికారు. అర్చకులు దేవస్థానం తరఫున శేషవస్త్రాలు, జ్ఞాపిక, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. స్థానాచార్యులు స్థలశాయి శ్రీరామ మహా పట్టాభిషేక విశిష్టతను భక్తులకు వివరించారు. తొలుత శ్రీరామ బంగారు పాదుకలు, అనంతరం రాజదండం, రాజముద్రిక, భక్తరామదాసు చేయించిన పచ్చల పతకాన్ని శ్రీరాముడికి, చింతాకు పతకాన్ని సీతమ్మకు, శ్రీరామ మాడ లక్ష్మణస్వామికి, తామరం, బంగారు ఛత్రం, రాజఖడ్గం, సామ్రాట్ కిరీటాన్ని రామయ్యకు ధరింపజేశారు.

### ఎమ్మెల్యే రాజా సింగ్ పై

## కేసు నమోదు

**హైదరాబాద్, ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**
గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం రోజున అనుమతి లేకుండా భారీగా భక్తులతో శోభాయాత్ర నిర్వహించారని సుమోటోగా కేసు నమోదు చేశారు పోలీసులు. ర్యాలీగా వస్తున్న సమయంలో గౌలిగూడ వద్ద ర్యాలీని నిలిపి బాణాసంచా కాల్చారని పోలీసులు ఫిర్యాదులో పేర్కొన్నారు.
అంతేగాక, ర్యాలీని నిలిపివేసి భారీ సభను ఉద్దేశించి రాజా సింగ్ ప్రసంగించారని, దీంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడిందని పోలీసులు వెల్లడించారు. రాజా సింగ్ పై సెక్షన్ 341, 188, 280, 171-సీ రెడ్ విత్ 34 పీసీ సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రాజా సింగ్ తోపాటు జోగేందర్ సింగ్, బిట్టులపై కేసు నమోదు చేశారు పోలీసులు.

శ్రీరామనవమి సందర్భంగా రాజా సింగ్ నిర్వహించిన శోభయాత్రలో భక్తుల ముసుగులో వచ్చిన దొంగలు చేతివాటాన్ని ప్రదర్శించారు. దీంతో మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్‌కు పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. 18 సెల్ ఫోన్లు, 9 మంది బంగారం పోయిందంటూ బాధితులు ఫిర్యాదు చేశారు.
శోభయాత్రలో చొరబడి భక్తులతో కలిసి గొలుసులు, సెల్ ఫోన్లు కొట్టేశారు. అంతేగాక, సివిల్ డ్రెస్ లో ఉన్న ఓ పోలీసు మెడలో ఉన్న చైన్ ను కొట్టేసేందుకు ప్రయత్నించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.
బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీసీటీవీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దొంగలను పట్టుకునే పనిలో పడ్డారు పోలీసులు. చోరీలకు పాల్పడింది మంగుర్ బస్తి యువకులుగా అనుమానిస్తున్నారు. 18 నుంచి 28 ఏళ్ల మధ్య వయస్సున్న చైన్ స్నాచర్స్ ఈ చోరీలకు పాల్పడినట్లు గుర్తించారు.

### తెలంగాణలోకి

## ఏనుగుల మంద

**హైదరాబాద్, ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**
ఉత్తర తెలంగాణ సరిహద్దు జిల్లాల ప్రజలు ఏనుగుల భయంతో గజగజ వణికిపోతున్నారు. ఇటీవల ఏనుగు దాడిలో ఇద్దరు రైతుల మృతి మరువక ముందే.. మహారాష్ట్రలో సంచరిస్తున్న 60-70 ఏనుగుల మంద తెలంగాణలోకి వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు హెచ్చరిస్తున్నారు.మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా నుంచి రాష్ట్రంలోని కుమ్రుంభీం- ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ అటవీడివిజన్‌లో ఈ ఏనుగులు అడుగుపెట్టొచ్చని ఆ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

## మోదీకి మళ్లీ ప్రధానిగా అవకాశం ఇవ్వండి

ఈ ఒక్క ఆపరేషన్‌లోనే అత్యధిక మంది నక్సలైట్లు మరణించడం.. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే ఇదే తొలిసారి అని ఆయన వివరించారు. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత.. నక్సలైట్లను అణచివేసే కార్యక్రమం తీవ్రమైందని అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ఇంకా నాలుగు జిల్లాల్లో మాత్రమే నక్సల్స్ ప్రభావం ఉందన్నారు.అయితే గతంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నక్సలైట్ల అణిచివేతకు కేంద్రంతో సహకరించలేదని ఆరోపించారు. కానీ ఛత్తీస్‌గఢ్‌లో ప్రభుత్వం మారిందన్నారు. ఆ తర్వాత కేవలం 90 రోజుల్లోనే 86 మంది నక్సలైట్లు మరణించారని చెప్పారు. అలాగే 126 మంది నక్సెలైట్లు అరెస్ట్ చేశామని... మరో 250 మంది నక్సలైట్లు ప్రభుత్వానికి లొంగిపోయారని అమిత్ షా విశదీకరించారు.
అయితే ఈ నక్సలైట్ల మరణంపై దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సుప్రియా డిమాండ్ చేశారు. దీనిపై అమిత్ షా తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మూడింట ఒక వంతు నక్సలైట్లు ఉండేవారని గుర్తు చేశారు.కానీ ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. ఈ పదేళ్లలో నక్సలైట్ల ప్రభావం గల ప్రాంతాల్లో 250 సెక్యూరిటీ క్యాంపులు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇక మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, జార?ండ్, బిహార్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో నక్సలిజం పూర్తిగా పోయిందన్నారు.

# శ్రీరామ నవమి వేడుకల ఏర్పాట్లలో జిల్లా యంత్రాంగం పనితీరు భేష్

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారు**

**ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను అభినందించిన కమిషనర్ హనుమంతరావు**

**భక్తులుకు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున మంచినీళ్లు, మజ్జిగ, అన్నదాన సేవలు అమోఘం**



**భద్రాద్రి జిల్లా /భద్రాచలం /ఏప్రిల్.18/ అక్షరం న్యూస్**

భద్రాచలంలో రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా నిర్వహించారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు.
సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన కొనియాడారు. మహోత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులకు అభినందనలు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలుకు చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. స్వామివారి వేడుకలు వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని, భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్ మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు.
ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు తలంబ్రాలు ఆనవాయితీగా వస్తున్నదని, ఆ క్రమంలోనే సీతారాముల కల్యాణం రోజున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మహా పట్టాభిషేకం వేడుకలకు రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని , ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో జిల్లా యంత్రాంగం పనిచేసి వేడుకలను విజయవంతం చేశారని అన్నారు.
శ్రీరామనవమి రోజున కళ్యాణం ముగిసిన తదుపరి భద్రాచలంలో 60 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు ద్వారా అలాగే ఆర్టీసీ బస్సులలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న స్వామి వారి తలంబ్రాలు కొరియర్, పోస్టల్, కార్గో ద్వారా పొందేందుకు దేవస్థానం భక్తులకు అవకాశం కల్పించారని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి వచ్చిన భక్తులుకు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున సేవలు అందించి మంచినీళు ,, మజ్జిగ, అన్నదానం చేసారని వారి సేవలను కొనియాడారు.

**సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావును మెమొంటో అందజేత**

శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న దేవాదాయ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు కు మెమొంటో బహుకరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిపిఆర్ఓ కార్యాలయం మరియు ఐటీడీఏ భద్రాచలం డి పి ఆర్ ఓ మరియు అదన పౌర సంబంధాల అధికారి, సిబ్బంది.

## ఏసీబీ వలలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఉద్యోగులు



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఏప్రిల్.18/ అక్షరం న్యూస్**

పాల్వంచ మున్సిపాలిటీలో అక్రమ సంపాదన కు అలవాటు పడి అవినీతికి పాల్పడిన ఇద్దరు టౌన్ ప్లానింగ్ ఉద్యోగులను రెడ్ హ్యాండెడ్గా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం పాల్వంచ పట్టణానికి చెందిన కాంపెల్లి కనకేష్ తన భూమి ఎల్.ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేయగా టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రమణి, ఔట్సోర్సింగ్ ఉద్యోగి ప్రసన్న 15,000 లంచం డిమాండ్ చేయటంతో కనకేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు .రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని విచారణ చేపట్టారు.

## భూమి అమ్ముతానని,అడ్వాన్స్ తీసుకున్న బిఆర్ఎస్ నాయకుడు పై కేసు నమోదు

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**

గంభీరావుపేట మండల కేంద్రంలో భూమి అమ్ముతానని అడ్వాన్స్ తీసుకొని,భూమి రిజిస్టర్ చేయకుండా,అడ్వాన్స్ డబ్బులు ఇవ్వమని అడిగితే బెదిరింపులకు గురిచేసిన బీ ఆర్ఎస్ నాయకుడు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.ఎస్సై రామ్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం దుబ్బాక మండల నాగారం గ్రామానికి చెందిన కాముని రాములు,గంభీరావుపేట చెందిన లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి కుర్దు లింగంపల్లి శివారులో గల 103 బీ సర్వే నెంబరు గల 6.6 ఎకరాల భూమి కలదని, ఒక ఎకరం భూమి రూ.తొమ్మిది లక్షల 60 వేల రూపాయలకు అమ్ముతానని కాముని రాములు 2019 సంవత్సరంలో రూ.రెండు లక్షల రూపాయలు అడ్వాన్స్ తీసుకున్నాడని తెలిపారు. మిగతా డబ్బులు బాండ్ పేపర్ రాసుకున్నారని అన్నారు. ఆ భూమి కోర్టు ద్వారా కమలాకర్ రెడ్డి చిన్ననానా కూతురు కు సంబంధించినదని తెలువ డంలో, కమలాకర్ రెడ్డిని ఆ భూమి నీది కానిది ఎందుకు అమ్మావని,అడ్వాన్స్ డబ్బులు తిరిగి ఇవ్వాలని కాముని రాములు అడగడంతో.దిక్కున్న చోట చెప్పుకో,డబ్బులు ఇవ్వను బూతులు తిట్టి, బెదిరించడంతో రాములు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.ఇంకెవరైనా లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి బాధితులు ఉంటే భయపడకుండా పోలీస్ స్టేషన్ కువచ్చి ఫిర్యాదు చేయాలి ఎస్సై అన్నారు.

## పేకాట రాయుల పై కేసు నమోదు



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**

గంభీరావుపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని నమ్మదగ సమాచారం మేరకు గంభీరావుపేట బి రామ్మోహన్ మరియు సిబ్బంది తనిఖీ చేయగా ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పట్టుకున్నారు.వారి నుంచి రూ.4360,5 సెల్ ఫోన్లు,మూడు బైకులు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు

## రంగారెడ్డి జిల్లాలో మొదటి రోజు మూడు నామినేషన్లు





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ :**

లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. చేవేళ్ళ పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి మొదటి రోజు మొత్తం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయని జిల్లా రిటర్నింగ్ అధికారి శశాంక తెలిపారు. సోషలిస్టు పార్టీ ఇండియా పార్టీ అభ్యర్థిగా బి వెంకట్ రమేష్ బాబు, స్వతంత్ర అభ్యర్థిగా మహమ్మద్ ముస్తాఫా రిజ్వాన్, ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థిగా పాలమాకుల మధులు ఒక్కో సెట్ చొప్పున రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్లు వేశారని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు.



# స్మశానవాటిక స్థలాన్ని కాపాడాలి : హరీష్‌గౌడ్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ :**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ పరిధిలోని సర్వే నెంబర్ 97 లో గల స్మశాన వాటికను అన్యాక్రాంతం కాకుండా చూడాలని తహశీల్దార్‌ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి హరీష్ గౌడ్ కోరారు. ఈ మేరకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరీష్‌గౌడ్ మాట్లాడుతూ గతంలోనే ఫిబ్రవరిలో ఈ విషయంపై గత తహశీల్దార్‌కు సమస్యను వివరించివ వినతిపత్రాన్ని అందించామన్నారు. అయినా స్పందన రాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలను కాపాడాలని అన్యక్రాంతం కాకుండా తగు చర్యలు చేపట్టి ప్రభుత్వ స్థలాలలో వెంటనే బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ సమస్యపై చర్యలు తీసుకోకపోతే ఆర్డీవో, కలెక్టర్, రెవెన్యూ శాఖ మంత్రిని కలిసి సమస్యను వివరిస్తామని తెలిపారు. ఒకవేళ చర్యలు తీసుకోకుండా ఇదే రీతిలో నిర్లక్ష్యం వహిస్తే ధర్నాలు చేయడానికైనా, రాస్తారోకోలు చేయడానికైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సంస్కర్త సర్వేపల్లి రాంచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ లీడర్ రాంప్రసాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేఎంసీలో ప్రభుత్వ స్థలాన్ని కాపాడటంలో కమిషనర్ నిర్లక్ష్యం

### – ఆరోపించిన కార్పొరేటర్లు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ :**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన స్థలం చుట్టూ ప్రహరీని నిర్మించాలని కమిషనర్ ను గత నెల రోజులుగా అడుగుతున్నా పట్టించుకోవడం లేదని కార్పొరేటర్లు మండిపడుతున్నారు. స్థలం హద్దులను ఇప్పటికే గండిపేట్ తాసిల్దార్ ఆధ్వర్యంలో నిర్ధారించి హద్దులను స్కెచ్ ను కమిషనర్ కు అందజేశారు. 2020 వ సంవత్సరం జూన్ 12 వ తేదీన జిల్లా కలెక్టర్ సర్వే నంబర్ 181 లోని రెండు ఎకరాల ఏడు గుంటల స్థలాన్ని బండ్లగూడ కార్పొరేషన్ భవన కార్యాలయం కోసం కేటాయించారన్నారు. భవన నిర్మాణానికి కేవలం 2500 గజాల స్థలంలో నిర్మించారన్నారు. వాస్తు పేరిట అలాగే ఈ భవనం వెనకాలే ఉన్న అక్రమ లేఔట్ కు దారి చూపేందుకు కార్పొరేషన్ భవనాన్ని పూర్తిస్థాయిలో కలెక్టర్ ఇచ్చిన స్థలంలో నిర్మించలేదన్నారు. ఈ లే ఔట్ కు ఎలాంటి అనుమతులు లేవన్నారు. అలాగే కన్వర్షన్ లేకుండానే ఇక్కడ నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. బండ్లగూడ కార్పొరేషన్ నుండి ప్లాట్ నెంబర్ లేకుండా కేవలం ప్లాట్ నెంబర్ బదులు ఏబిసిడి అంటూ పర్మిషన్లు ఇస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఏబిసిడి పేరిట ఎక్కడ పర్మిషన్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కానీ బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ లో ప్లాట్ నెంబర్ బదులు ఏబిసిడిలో వేసి పర్మిషన్లు ఇస్తున్నారన్నారు. ఈ భవనాలకు కార్పొరేషన్ భవనానికి చెందిన స్థలం నుండి దారి చూపుతూ నిర్మాణాలు చేపట్టి విక్రయిస్తున్నారని మండిపడ్డారు. ఇందులో కమిషనర్ తో పాటు టౌన్ ప్లానింగ్ అధికారుల పాత్ర ఉందని స్పష్టంగా తెలుస్తోందని ఆరోపించారు. తాము గత కొన్ని రోజులుగా ప్రహరీని నిర్మించాలని కోరుతున్న కమిషనర్ స్పందించడం లేదన్నారు. ప్రహరి నిర్మాణం కోసం మరోసారి ప్రశ్నిస్తే తాను కార్పొరేటర్ల జీతాగాన్ని కాదని, గవర్నమెంట్ జీతగాన్ని ఎప్పుడు ఏ పని చేయాలో తెలుసునని కమిషనర్ నిర్లక్ష్యపు సమాదానం ఇచ్చారన్నారు. ఆ స్థలం కబ్జా కాకుండా ప్రహారిని, కంచెను నిర్మించాలని కోరినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కమిషనర్ తీరు మార్చుకోవాలని సూచించారు.


## కామ్రేడ్ తాళ్లపల్లి పోషయ్యకు ఎర్రజెండా లాల్ సలాం



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో గట్టేపల్లి మురళితో కలిసి ఎన్నో పోరాటాలు కొనసాగించిన మృతి చెందిన కామ్రేడ్ తాళ్లపల్లి పోచయ్యకు వారి కుటుంబ సభ్యులు కామ్రేడ్స్ ఘనంగా నివాళు లర్పించారు ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీల సభ్యునిగా కొనసాగుతూ తుది శ్వాస వరకు అదే పార్టీలో ఉంటూ తన సేవలు అందించిన ఓదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన తాళ్లపల్లి పోచయ్య .అలాగే తన కుమారులైన నలుగురు కుమారుల తన తండ్రి బాటలోనే నడుస్తూ కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీల సభ్యులుగా కొనసాగుతున్నారు .రెండవ కుమారుడైన తాళ్లపల్లి మల్లయ్య పెద్దపెల్లి జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు అలాగే తన మూడవ కుమారుడైన తాళ్లపల్లి లక్ష్మణ్ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు .మరియు తన మనవడు తాళ్లపల్లి సురేందర్ ఏవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులుగా కొనసాగుతూ వస్తున్నారు ఈ విధంగా మృతుడు కామ్రేడ్ తాళ్ల పెల్లి పోచయ్య తను ఎత్తిన జెండాను దించకుండా తన కుమారులు కు కల్గినటువంటి సంతానం కుటుంబ సభ్యులందరూ కలిసి అదే బాటలో అదే జెండా కింద ఒకే గొడుగు కింద ఒకే పార్టీ పైన ఏకతాటిపై నడుచుకుంటూ తాళ్లపల్లి పోచయ్య ఆశయాలను కొనసాగిస్తూ వచ్చారు .నేటికీ కామ్రేడ్ తాళ్లపల్లి పోచయ్య తుది శ్వాస విడిచి ఏడు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా తన కుటుంబ సభ్యులందరూ వారి కి ఘనమైన నివాళులు అర్పించారు

## మణికొండలో నీటి సమస్యలు రాకుండా చర్యలు : కమిషనర్ డీ.ప్రదీప్‌కుమార్




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీలో నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ డీ.ప్రదీప్‌కుమార్ అన్నారు. గురువారం పురపాలక సంఘ కార్యాలయంలో హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో మంచినీటి సరఫరాపై మున్సిపల్ కమిషనర్ డి ప్రదీప్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మణికొండలో ప్రజలు తాగునీటి సమస్యలు ఎదుర్కోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ మేరకు మున్సిపల్ జలమండలి అధికారులతో కలిసి సమన్వయం చేసుకొని పని చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డీఈ దివ్య జ్యోతి, ఏఈఈ సాయి మౌనిక, జియం రవీందర్ రెడ్డి, డీజియం నారాయణ, మేనేజర్ స్ఫూర్తి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి :స్వీప్ నోడల్ ఆఫీసర్ శరత్‌చంద్ర


**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ :**

ఓటు అనే ఆయుధంతో మనకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే అవకాశాన్ని అందరూ సద్వినియోగించుకోవాలని సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ థీమ్ కార్యక్రమాన్ని మణికొండ మునిసిపల్ పరిధిలోని హైదరాబాద్ ప్రెసిడెన్సీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నిర్భయంగా, డబ్బులు తీసుకోకుండా, మంచి వ్యక్తికి ఓటు వేసి మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ సాయి మౌనిక, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మమత, శానిటరీ ఇన్స్పెక్టర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కేసీఆర్ చేతుల మీదుగా బీ - ఫారమ్ అందుకున్న బాజిరెడ్డి గోవర్ధన్

**గెలిచి నిజామాబాద్ పార్లమెంట్ సీట్‌ను కానుకగా ఇవ్వాలి**
**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్**






**నిజామాబాద్ ఏప్రిల్ 18 ((అక్షరం న్యూస్)**
నిజామాబాద్ పార్లమెంట్ బీ అర్ ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గురువారం తెలంగాణ భవన్ లో కేసీఆర్ చేతుల మీదుగా బీ-ఫారమ్ అందుకున్నారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ గెలిచి నిజామాబాద్ పార్లమెంట్ సీట్ ను కానుకగా ఇవ్వాలని కోరారని బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. ఎప్పుడు ప్రజా క్షేత్రంలో తిరిగే నాయకుడవు, ప్రజల సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేసే ప్రజా నాయకుడవు కనుకే అన్ని నియోజకవర్గాలలో పట్టున్నందున ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేయడం జరిగిందని, తప్పకుండా విజయం సాధిస్తావని ఆశీర్వదించారని తెలిపారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నాపై నమ్మకంతో బీఫామ్ ఇచ్చిన కెసిఆర్ కు గెలిచి నిజామాబాద్ పార్లమెంట్ సీటును కానుకగా ఇస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, రాజ్య సభ సభ్యుడు సురేశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు గణేశ్ గుప్తా, జీవన్ రెడ్డి, జడ్పీ ఛైర్మన్లు విఠల్ రావు, దావ వసంత, అలీం, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు...

**అల్లాడుతున్న ప్రజలు**
**ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి**






**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 18 ((అక్షరం న్యూస్)**
రోజురోజుకు పగటి ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయి. మండే ఎండలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. చిన్నారులు, పెద్దలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఉదయం పది గంటల నుంచి భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. సాయంత్రం 5 గంటల వరకు కూడా వేడి వాతావరణం నెలకొంటోంది. బొగ్గు గనుల ప్రాంతమైన కొత్తగూడెంతో పాటు రుద్రంపూర్, రామవరం ప్రాంతాలలో ఎండ వేడిమి రోజురోజుకు తీవ్రమవుతోంది. దీంతో ప్రజలు బయటికి రావాలంటే జంకుతున్నారు. మధ్యాహ్న వేళల్లో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. తప్పని పరిస్థితుల్లో బయటికి వచ్చే వారు గోడుగు, టోపీ, ముఖానికి మస్క్ ధరించి వస్తున్నారు. ఎండ వేడిమి తాళలేక ప్రజలు శీతలపానీయాలు తాగుతూ సేదతీరుతున్నారు. కొబ్బరి బోండాలు, కూల్ డ్రింక్ షాపులు, పండ్ల రసాల స్టాళ్ల వద్ద ప్రజలు బారులుతీరుతున్నారు.

– జిల్లాలో ఉష్ణోగ్రతుల ఇలా..

జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు ఇలా ఉన్నాయి. అశ్వాపురంలో అత్యధికంగా 44.7డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పినపాక మండలం ఈ బయ్యారంలో 44.5, సుజాతనగర్ మండలంలో 44.4, చుంచుపల్లి మండలంలో గరిమెళ్లపాడులో 44.3, కొత్తగూడెం మండలం పాత కొత్తగూడెంలో 44.0, భద్రాచలంలో 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పాల్వంచ మండలం సీతారాంపురంలో 43.7, యానంబైలులో 43.6, భద్రాచలం మండలం భద్రాచలం (గోదావరి బ్యాంకు) 43.6, కరకగూడెం మండలం కరకగడెంలో 43.6, జూలూరుపాడు మండలంలో 43.5, దుమ్ముగూడెం మండలంలో 43.5, మణుగూరులో 43.5, లక్ష్మీదేవిపల్లిలో 43.5, చర్ల మండలం సీతారాంపురంలో 43.4, చంద్రుగొండ మండలం మద్దుకూరులో 43.4, ఆళ్లపల్లి మండలంలో 43.1, గుండాలలో 42.8, ఇల్లెందులో 42.1డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ములకలపల్లిలో 41.5, టేకులపల్లిలో 41.2, బూర్గంపాడు లో 41.2, అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లంలో 41.1, అశ్వారావుపేటలో 40.9, దమ్మపేట మండలం నాయుడుపేటలో 40.7, మల్కారంలో 40.6, మందపల్లిలో 40.6, నాగుపల్లిలో 39.8, అంకంపాలెంలో 39.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

**లక్షమందితో బలరాం నాయక్ నామినేషన్**
**15 ఎం పి సీట్లు గెలిపించి సోనియా రాహుల్ గాంధీ లకు కానుక ఇద్దాము**
**బి అర్ స్.బి జే పీ రెండు ఒక తాను ముక్కలే**
**ఇల్లందు నుండి భారీ సంఖ్యలో కదిలించాలి**
**కాంగ్రెస్ నేతలకు చురకలు అంటించిన మంత్రి తుమ్మల**



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 18 ((అక్షరం న్యూస్)**
మహబూబ్ బాద్ లో నేడు జరిగే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి,మహబూబ్ బాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ మహిళా శక్తి సభలో అయినా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో 15 ఎం పి సీట్లు అందులో మహబూబ్ బాద్ ను భారీ మెజారిటీ తో బలరాం నాయక్ ను గెలిపించి సోనియా, రాహుల్ లకు కానుక గా ఇచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. నేడు మహబూబాబాద్ లో బలం నాయక్ నామినేషన్ సందర్భంగా లక్ష మందితో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో ఇల్లందు నియోజకవర్గంలో నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కదిలి రావాలని కోరారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక తాను ముక్కలేనని విమర్శించారు. పదేళ్ల బిజెపి ప్రభుత్వంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలు అన్నింటిని తెగ నమ్మారని వైజాగ్ స్టీల్ ప్లాంట్ విమానాశ్రయాలు రైల్వే తదితర సంస్థలను ప్రైవేటుపరం చేశారని తిరిగి మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే తెలంగాణలోని బొగ్గు పరిశ్రమను సైతం తెగ నమ్ముతుందని అన్నారు. దేశంలో ప్రజలు లౌకిక ప్రజాస్వామ్య శక్తుల పట్ల నమ్మకంతో ఉన్నారని ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో రావడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం మరో మూడు నెలల్లో పడిపోతుందని నీచంగా మాట్లాడటం ఆ పార్టీ నాయకులకే చెందుతుంద
న్నారు. ఐదు సంవత్సరాల తర్వాత ఎవరైనా అధికారంలో రావాలని కోరుకుంటారని కానీ టిఆర్ఎస్ మూడు నెలల్లోనే తిరిగి అధికారంలోకి రావడానికి పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆ పార్టీ ఉంటుందో ఉడుతుందో తెలియదు గానీ కొంతమంది నాయకులు మాట్లాడే తీరు పట్ల ప్రజలు అసహించు
కుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులు దొరకని దిక్కులేని స్థితిలో ఉన్న టిఆర్ఎస్ నాయకత్వం నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినప్పటికీ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో బలపరిచేందుకు ప్రజల సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. తుక్కుగూడ రాహుల్ గాంధీ బహిరంగ సభకు ఇల్లందు నియోజకవర్గ నుండి అనుకున్న సంఖ్యలో హాజరు కాలేదన్న రిపోర్టు తమ దగ్గర ఉందని అలాంటి తప్పు నేడు జరగబోయే ముఖ్యమంత్రి కార్యక్రమాల్లో జరగవద్దని ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ ఛైర్మన్ దమ్మలపాటికి చురకలు అంటించారు. కాంగ్రెస్ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, మహిళా నాయకురాలు దేవి ప్రసన్న, మండల అధ్యక్షుడు పులి సైదులు, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ ఛైర్మన్ అనసూయ, సుదర్శన్ కోరి కొక్కు నాగేశ్వరరావు మహిళా సంఘం నాయకురాళ్ళు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలు సత్వరమే పూర్తి చేయాలని మంత్రి కి వినతి

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 18 ((అక్షరం న్యూస్)**
:సీతారామ ప్రాజెక్టు రోలు పాడ్ కి అనుసంధానం చేయాలి అని,ప్రధాన కాలువలు సత్వరమే పూర్తి చేయాలని,కాలువలు నిర్మాణం కోసం 2019 అవార్డు ప్రకటించిన భూములకు పస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ ఆద్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి రైతులు వినతి పత్రాన్ని గురువారం అందజేశారు.

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కామేపల్లి రైతులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుగ్గి కృష్ణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టి కి . సీతారామ ప్రాజెక్ట్ పనులు ప్రారంభం కావడం లేదని వివరించారు. సత్వరమే పూర్తి చేసి సాగు నీరు అందించాలని, కామేపల్లి మండలం లో భూసేకరణ అవార్డు ప్రకటించి నేటికీ డబ్బులు చెల్లించలేదని,వివరించారు, గోదావరి నదిపై దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణం చేసి సాగునీరు అందించాలని రెండు దశాబ్దాలపైగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇల్లందు నియోజకవర్గం రోలపాడ్ ను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మార్చాలి అని కోరారు. జూలూరుపాడు మండలం పాపకల్లు గుట్టల వరకు ప్రధాన కాలువల నిర్మాణం చేసి రెండు సంవత్సరాల అవుతున్న పనులు ముందుకు సాగటం లేదని,2019లో ఏన్కూరు కామేపల్లి భూసేక అవార్డు ప్రకటించి నేటికీ డబ్బులు చెల్లించలేదు కాలువల పనులు ప్రారంభం కావడం లేదు పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేయాల్సిన సీతారామ ప్రాజెక్ట్ నత్తనడకన ఉంది సత్వరమే పూర్తి చేయటం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టును నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఖమ్మం జిల్లా ఆయకట్టును రక్షించాలని కామేపల్లి, కారేపల్లి మండలాల సాగు భూములకు సాగునీరు అందించాలి అందుకు అవసరమైన



నిధులు కేటాయించాలని కోరారు.భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం సరైన నష్టపరిహారం అందించాలి అని కోరారు, ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య,కుందనపల్లి నరేంద్ర రైతులు బాలాజీ, వీరయ్య, గోపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థి బలరాం నాయక్ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 18 ((అక్షరం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నామినేషన్ కార్యక్రమాన్ని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. మండల పరిధిలోని పాత లింగాల గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి అధ్యక్షతన గురువారం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. మహబూబాబాద్ లో ఎంపీ బలరాం నాయక్ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతారని కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ అభ్యర్థి కోరిక బలరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్ రెడ్డి, యువజన నాయకులు చరణ్ రెడ్డి ,డిసిసి అధ్యక్షుడు దుర్గాప్రసాద్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఇల్లందు మున్సిపల్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, ఎంపీటీసీలు జగన్నాథరెడ్డి నల్లమోతు లక్ష్మయ్య, మండల జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ధరావత్ రాములు దుర్మరణం.



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 18 ((అక్షరం న్యూస్)**
మండలంలోని సాయిరాం తండా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ధరావత్ రాములు( 38) దుర్మరణం చెందారు. గురువారం సాయంత్రం ఏన్కూరు మండలం భగవాన్ నాయక్ తండాకు చెందిన రాములు తోపాటు మరొక వ్యక్తి కొత్తగూడెం నుంచి జూలూరుపాడు వైపునకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా జూలూరుపాడు నుంచి సాయిరాం తండాకు చెందిన చరణ్ ద్విచక్ర వాహన ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో రాములు తీవ్రంగా గాయపడి మృతి చెందారు.ప్రమాద సమాచారం తెలుసుకున్న జూలూరుపాడు ఎస్సై జీవన్ రాజు పోలీస్ సిబ్బందితో ఘటన స్థలాన్ని చేరుకుని రాములు మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీవన్ రాజు తెలిపారు.

## వైన్‌షాప్‌లో దొంగతనం

**సుమారు 20000 రూపాయలు నగదు కొన్ని మందు బాటిల్స్ ను ఎత్తుకెళ్లిన దొంగలు,**

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 18 ((అక్షరం న్యూస్)** నేలకొండపల్లి మండలంలోని నే లకొండపల్లి గ్రామంలో వైన్ షాప్ నెంబర్, జిఎస్ఎల్ నెంబర్ 48, శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ వైన్ షాప్ కలదు, ఇట్టి వైన్ షాపు 16-4 2024న సాయంత్రం షాపు బేరం అయిపోయిన తర్వాత షాపు బంద్ చేసి, తాళాలు వేసుకుని ఇంటికి వెళ్లడం జరిగినది,మరల మరుసటి రోజు ఉదయం 9, 30 గంటలకు వచ్చి షాపు తెరిచి చూడగా షాపుపై నుండి వెలుతురు కొట్టుతూ ఉన్నది, ఏమిటా అని పైకి చూడగా షాపు పైన ఉన్న రేకులను తొలగించి దొంగలు షాపులోకి దిగి, షాపులో గల్లా పెట్టిలో ఉన్న నగదు 20 వేల రూపాయలను కొన్ని మందు బాటిల్స్ ను తీసుకొని వెళ్ళినారు అని షాపు యజమాని అయిన, పాలవాయి శ్రీను తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు 50 సంవత్సరాలు, రాజేశ్వరపురం గ్రామం, నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వడం జరిగినది, నేలకొండపల్లి పోలీస్ వారు కేసు టేకప్ చేసి విచారణ చేస్తూ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చంద్రుగొండ ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్):** లారీ వెనక నుండి ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అయ్యన్నపాలెం మూలమలుపు వద్ద చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ పట్నానికి చెందిన ప్రైవేట్ రిటైర్డ్ టీచర్ ఆత్కూర్ శ్రీకృష్ణ చక్రపాణి (60) గురువారం తెల్లవారుజామున ఇంటి నుండి స్కూటీపై భద్రాచలం రామాలయానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో చంద్రుగొండ మండలం అయిన పాలెం గ్రామ మూలమలుపు వద్ద జాతీయ రహదారిపై వెనుక భాగము నుండి లారీ వచ్చి స్కూటీని ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనం పడిపోయింది. లారీ స్కూటీ పై నుంచి వెళ్లడంతో ఆత్కూర్ శ్రీకృష్ణ చక్రపాణి (60) సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతుడి భార్య త్రయాదతి ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు .మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## సిద్దిపేటలో కొనసాగుతున్న పోస్ట్ కార్డు ఉద్యమం



**సిద్దిపేట ఏప్రిల్ 18, (అక్షరం న్యూస్)** రైతులకు ఇవ్వాల్సిన హామీలు వెంటనే అమలు చేయాలనీ అగ్రహం ఆవేదన తో సీఎం రేవంత్ కు పోస్ట్ కార్డు లు వ్రాస్తున్న రైతులు పెన్షన్ ఇస్తా అన్నాడు మహిళలకు 2500ఇస్తా అన్నాడు రైతు బందు అన్నాడు రుణమాఫీ అన్నాడు వరికి బోనస్ అన్నాడు అన్ని బోగస్ మాటలు చెప్పి మోసం చేసిండు అంటున్న రైతులు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే మాట మార్చిన రేవంత్ కు ఎంపీ ఎన్నికల్లో ఓటు తో బుద్ధి చెపుతాము అంటున్న రైతులు

## గత ప్రభుత్వ నిర్లక్ష్యమే రైతులకు శాపం



**జనగామ,ఏప్రియల్(18) (అక్షరం న్యూస్)**
గత ప్రభుత్వ నిర్లక్ష్యమే రైతులకు శాపంగా మారిందని పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల.యశస్విని రెడ్డి అవేదన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే గురువారం పాలకుర్తి మండలం లోని వివిధ గ్రామాల రైతులకు సంబంధించి ఎస్సారెస్పీ కాలువలను సందర్శించి పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యేమాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ మాజీమంత్రి దయా కర్ రావు చేసిన నిర్లక్ష్య%శీ% వల్లనే రైతులకు శాపంగా మారిందనిఅన్నారు.కోమటిగూడెం, బోయినగూడెం,గూడూరు, కోతులబాద్, తిరుమలగిరి, నర్సింగాపూర్ గ్రామాలకు సంబంధించిన ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కు 4%వా5వా% పాయింట్లను సందర్శించి వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి ఆయా గ్రామాల లోని రైతులగోడును క్షుణ్ణంగాఅడిగితెలుసు కున్నారు.తప్పకుండా రైతులకు న్యాయం చేయదానికి నిధులను, రైతులకు సంబంధిం చిన ప్రతిఎకరాకు సాగునీరును అందించేం దుకు తప్పక కృషి చేస్తానని హామీనిచ్చారు. ఇట్టి కాలువలకు సంబంధించిన సంబంధిత అధికారులతో పూర్తిస్థాయిలో పనులకు ఎస్టిమేషన్లు తెప్పిస్తామన్నారు. ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి పనులను పూర్తి చేసి రైతులను కాపాడుకుంటామని అన్నారు.ఈమధ్యకాలంలో ప్రతిపక్షాలు చేసేటువంటి అసత్య ప్రచారాలను రైతులు గమనిస్తున్నారని,ఇలాంటితప్పుడు కూతలు కూస్తే అటువంటి నాయకులను ప్రజలు గ్రామాల్లో తిరగనివ్వకుండా వారికి తగిన గుణపాఠంచెబుతారనిగుర్తుచేశారు.ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గీరగాని కుమార స్వామి, పిఎసిఎస్ ఛైర్మన్ కాకిరాల.హరి ప్రసాద్ ఎస్సీ సెల్ నాయకులుజలగం.కుమార్,మాజీసర్పంచులుపుల్లయ్య,అశోక్,శ్రీనివాస్,పాలకుర్తి పట్టణ అధ్యక్షులు నాగయ్య యువనాయకులు మహేందర్ లతోపాటు ఆయా గ్రామాల కార్యకర్తలు రైతులు దాదాపు 300 మంది పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- **పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**



పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -18 అక్షరం న్యూస్

భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం లోక్ సభ ఎన్నికలకు ఏప్రిల్ 18న గురువారం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలోని పార్లమెంటరీ స్థానాలకు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నాల్గవ విడతలో ఎన్నికలు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా పెద్దపల్లి పార్లమెంటరీ స్థానానికి గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశామని అన్నారు. ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని, ప్రభుత్వ పని దినాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ వద్ద నామినేషన్లు స్వీకరించనున్నట్లు, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటీని, ఏప్రిల్ 29 వరకు ఉప సంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

- **పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా సమీర్ నైరంతర్యా**
- **పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో భేటి అయిన ఎన్నికల వ్యయ పరిశీలకులు**
- **సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు**



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ – 18 అక్షరం న్యూస్

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చులు పరిశీలించేందుకు ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు జిల్లాకు చేరుకున్నారు. భారత ఎన్నికల కమీషన్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా సమీర్ నైరంతర్యా ను ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమించడం జరిగింది.

గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన చాంబర్ లో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ బృందాలు వాటి పనితీరు తదితర అంశాలను కలెక్టర్ ఎన్నికల పరిశీకులకులకు వివరించారు. అనంతరం సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులు పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు . ఈ కార్యక్రమంలో డి.సి.ఓ. శ్రీమాల, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాస్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, సోషల్ మీడియా ఇంచార్జీ నరహరి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 20న కాంగ్రేస్ నామినేషన్ విజయవంతం చేయ్యాలి - జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఆవుల రాజిరెడ్డి





మెదక్ బ్యూరో, నర్సాపూర్, ఏప్రిల్ 18(అక్షరం న్యూస్):

ఈ నెల 20వ తేదీన మెదక్ ఎంపీ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కారిక్రమాన్ని విజయవంతం చెయ్యాలని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పార్టీ శ్రేణులకు దిశనిర్దేశం చేశారు. గురువారం నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన ప్రెష్మీట్ లో వారు మాట్లాడు తూ.... ఈ నెల 20వ తేదిన ఉదయం 10గంటలకు మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి హాజరవుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు..

### సింగరేణి కార్మికునిగా ఉండి కూడా కొప్పుల ఏం పని చేశాడని

# ఓట్లు అడుగుతున్నాడు

- **ఎలక్షన్ కోడ్ పూర్తయిన వెంటనే కార్మికుల సమస్యలన్నింటిని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాం- రామగుండం ఎమ్మెల్యే**
- **పెద్దపల్లి ఎంపీ స్థానం మనదైతే కార్మికుల సమస్యలు తొలగిపోయినట్లే,గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం- రామగుండం ఎమ్మెల్యే**





జ్యోతి నగర్ ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్: మే నెల 13 న జరగబోయే పార్లమెంటు ఎలక్షన్స్ లో భాగంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ తో పాటు ఐ.ఎన్. టి యు. సి వేజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ , పెద్ద పెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కలిసి గురువారం బొగ్గు బాయి బాట కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఉదయం 11 ఏ బొగ్గు గారిపై ప్రచారం నిర్వహించారు. వేదిక వద్ద ఈరోజు ఉదయం కార్మికుల రిలీవింగ్ సమయంలో కార్మికులను ఉద్దేశించిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ గత గడిచిన 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీకి సింగరేణి కార్మికుల సమస్యలు కనబడలేదా, కార్మికుల కష్టనష్టాలను గాలికి వదిలేసిన బిఆర్ఎస్ పార్టీ అలాగే కార్మిక నాయకునిగా పనిచేసిన అనుభవం ఉన్న కొప్పుల ఏ విధంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి పనిచేశాడని ఓటు అడగడానికి వస్తున్నాడని ఆయన ప్రశ్నించారు..ఎమ్మెల్యే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి చమర గీతం పాడిన ప్రజలు రేపు జరగబోయే ఎంపీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీని అధపాతాలానికి తొక్క బోతున్నారని అన్నారు. కార్మికులు తలుచుకుంటే ఎంతటి వారినైనా పక్కకు పెట్టి వేస్తారని ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే తప్పకుండా కార్మికుల సమస్యలన్నింటికీ పరిష్కారం చూపుతామని కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే ప్రజా పాలన పేరుతో సింగరేణి సంస్థకు సమర్థుడైన సీఎండీ బలరాం నాయక్ ని నియమించామని అలాగే కార్మికుల కారుణ్య నియామకాల ఉద్యోగ నియామక పత్రాలు కూడా అందజేశామని. తొలి ప్రాంగం, సింగరేణిలో ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయించామని అన్నారు. అదే విధంగా పారిశ్రామిక క్షేత్రంలో కార్మికుల కుటుంబాల ప్రయోజనాలను యువతను దృష్టిలో ఉంచుకొని స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించినటువంటి ఇన్స్టిట్యూట్ ను త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. సింగరేణి కార్మికులకు ప్రమాద బీమా ఒక్క కోటి వరకు అందజేయాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికుల చెమట చుక్కతో సంపాదించిన పైసలతో మెడికల్ కాలేజీని నిర్మించారని ఆ మెడికల్ కాలేజీకి సింగరేణి మెడికల్ కాలేజ్ అని నామకరణం చేయాలని ప్రభుత్వానికి సూచించామని తెలిపారు. సింగరేణిలో ఉద్యోగ ఉద్యోగ నియామక వయోపరిమితి 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచేందుకు వెసులుబాటు కల్పించాలని ఉత్తర్వులు జారీ చేశామని త్వరలోనే సింగరేణి ఆధ్వర్యంలో 800వందల మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంటును ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. అలాగే సింగరేణి కార్మికులకు సంబంధించిన న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని కార్మికులు రక్తంతో చెమటను చిందించి సింగరేణి సంస్థను లాభాల బాటలో నిలిపితే గత ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరించి కార్మికుల ప్రయోజనాలను కాల రాసిందని కార్మికులను నిలువు దోపిడీ చేసిన ప్రభుత్వం ఏదైనా ఉన్నది అని అంటే అది బిఆర్ఎస్ అని త్వరలో జరగబోయే ఎంపీ ఎన్నికలలో స్వర్గీయ దివంగత నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం వెంకట్ స్వామి, కాక గారి వారసులు గడ్డం వంశి కృష్ణ ని కాంగ్రెస్ పార్టీ పక్షాన చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పెద్దపల్లి ఎంపీ స్థానం మనదే అయితే కార్మికుల సమస్యలు పూర్తిగా తొలగిపోయినట్లేనని గడ్డం వంశీకృష్ణను ఆదరించాలని కోరారు.ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికలలో ఎంపీగా అవకాశం ఇవ్వండి అని కార్మికులకు పూర్తిస్థాయిలో అంకితభావంతో పనిచేస్తానని తప్పకుండా నియోజక వర్గ%శీ% లో ఉన్న సమస్యలన్నింటినీ అదేవిధంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సమన్వయంతో కార్మిక నాయకులు ఐఎన్టీయూసీ వేజ్ బోర్డ్ చైర్మన్ గారి సహకారంతో ఎల్లవేళలా కార్మికుల సమస్యలకు తోడ్పాటును అందిస్తానని పెద్ద పెల్లి ఎంపీగా నాకు అవకాశం ఇవ్వండి అని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో మేయర్ పంగి అనిల్ కుమార్ కార్పొరేటర్ మహంకాళి స్వామి పాత పెల్లి ఎల్లయ్య పెద్దల్లి ప్రకాష్ మారేలి రాజిరెడ్డి పి తిరుపతి కాల్వ లింగస్వామి సుదర్శన్ గట్ల రమేష్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ప్రముఖ నాయకులు ఆయా విభాగాల అధ్యక్షులు కార్మిక నాయకులు,కార్మికులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ భవన హాల్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**విశ్వబ్రాహ్మణ కులస్తులు పలువురు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు**



జ్యోతి నగర్ ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ గోదావరిఖని మేదర్ బస్తి ఉల్లిగడ్డ బజార్ లో లివిశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ భవన బాంకెట్ హాల్ ని గురువారం రామగుండం ఎమ్మెల్యే మస్తాన్ గ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులుఎమ్మెల్యే ని సన్మానించారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నాకు గెలుపులో భాగస్వాములైన విశ్వబ్రాహ్మణ కుల బాంధవులకు ధన్యవాదాలు తెలుపుతూ, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు, ఈ కార్యక్రమంలో మహంకాళి స్వామి బాల అంకుష్ అడ్డాల రామస్వామి బొంతల రాజేష్ సుదర్శన్. రమేష్ ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,విశ్వబ్రాహ్మణ కులస్తులు,అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు,

## తొలి రోజు నాలుగు నామినేషన్లు స్వీకరణ

**పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -18 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో తొలి రోజు 4 నామినేషన్లు స్వీకరించినట్లు పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 02- పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో స్వతంత్ర అభ్యర్థులు దూడ మహిపాల్, దుర్గం రాజ్ కుమార్, నూకల నవీన్ , అక్కపాక తిరుపతి లు తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్ టి పి సి తెలంగాణ ప్లాంట్ కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

- **12 గంటలు పని చేయించుకుంటున్న కంపెనీల పై చర్య తీసుకోవాలి**
- **గుజ్జుల సత్యనారాయణరెడ్డి**



జ్యోతి నగర్ ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

స్థానిక ఎన్టిపిసి కార్యాలయంలో ఐఎఫ్టియు సమావేశం గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్ టి పి సి లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదు. 12 గంటలు పని చేయించుకుంటున్న పరిస్థితి ఉంది తక్కువ జీతాలతో పనిచేస్తున్న కార్మికుల కోసం పోరాటం చేయవలసిన అవసరం ఉందని అన్నారు కార్మికుల వద్ద పనుల కోసం లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ల పరుమ రద్దు చేయాలి అవినీతిపైన కార్మికులను కార్మికులతో పోరాట నిర్వహించాలి అని అన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా ప్రతినెల సమయానికి జీతాలు రాకుండా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఎండాకాలంలో మౌలిక సదుపాయాలు కల్పించి ఆరోగ్య భద్రత కల్పించాలని కోరుతున్నాం.తెలంగాణ ప్రాజెక్టులో టెండర్ పూర్తయిన కార్మికులకు మాత్రము పాత కార్మికులను పెట్టుకోవాలని కొత్త వాళ్ళ దగ్గర డబ్బులు తీసుకొని పెట్టుకునే పరిస్థితి ఉందని దీనిపైన. ఐఎఫ్టి యు ఆధ్వర్యంలో కార్మిక పక్షాన పోరాటం చేస్తుందని తెలిపారు.ఎన్ టి పి సి యాజమాన్యం మరియు లేబర్ ఆఫీసర్లు దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని కార్మికులకు జరుగుతున్న అన్యాయం పైన విచారణ జరిపించి తగిన న్యాయం చేసే అంతవరకు కార్మికుల పక్షాన పోరాడుతామని వారు తెలిపారు.అయినా కనీస వేతనాలు సమయానికి ఇవ్వాలని అన్ని కంపెనీలు కనీస వేతనాల జీవో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.డబ్బులు తీసుకుంటున్న కాంట్రాక్టర్లు తక్షణమే ఆపివేయాలని,పాత కార్మికులను తీసివేసి కొత్త కార్మికులను కేవలం డబ్బుల కోసం పెట్టుకుంటున్నారు. కొత్త కాంట్రాక్టర్లు పాత కార్మికుల కడుపు కొడుతున్నారని అన్నారు వీరి విధానం మార్చుకోకపోతే వాళ్ళ టెండర్ రద్దయ్యే వరకు పోరాడుతామని తెలిపారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఆడేపు శంకర్ గుమ్మడి వెంకన్న, గూడూరు వైకుంఠం, మార్త రాములు,గొల్లపల్లి చంద్రన్న, టి.శంకర్ రాయమల్లు లచ్చయ్య భూమయ్య తదితరులు పాల్గొన్నారు విప్లవ అభినందనలతో అడేపు శంకర్%×ఖీఖ% జిల్లా నాయకులు

## తాగునీటి పై అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు ఉంటాయి జిల్లా అధికారి సురేందర్





ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్) వేసవి కాలంలో తాగునీటిపై అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ సందర్భంగా గురువారం ఓదెల మండల పరిషత్ కార్యాలయాన్ని పెద్దపల్లి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సురేందర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా కార్యాలయంలో పని తీరుపై భారతిశారు ముఖ్యంగా. మండలంలోని ఏ గ్రామాలకు నీటి సమస్య ఎక్కువగా ఉందని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారులతో త్రాగునీటి కోసం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్ణాధికారి సురేందర్ మాట్లాడుతూ ఎండలు ఎక్కువ ఉన్నందున వచ్చే మాసంలో ఇంకా ఎక్కువ ఎండలు కొట్టే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్క అధికారి అప్రమత్తంగా ఉండాలని సంబంధిత గ్రామపంచాయతీలో నందు అదేవిధంగా ఎక్కడ కూడా నీటి సమస్యలు రాకుండా చూడాలని సమస్య ఉంటే వెంటనే గుర్తించి నీటి సమస్యలు తీర్చేందుకు ప్రయత్నం చేయాలని అదేవిధంగా ప్రజలకు త్రాగునీరు కోసం. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో మార్కెట్ వారసంతల దగ్గర వెంటనే చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా మానేరు పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామ పంచాయతీల నందు ఎక్కువ దృష్టి పెట్టి నీటి సమస్యలు రాకుండా చూడాలని ఒకవేళ అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు ప్రతి ఒక్క శాఖ ప్రజల కోసం పనిచేయాలని ఇది నా శాఖకు సంబంధించిన పని కాదు అని ఏ ఒక్క మండల స్థాయి అధికారి అనుకోవద్దు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు అదేవిధంగా మండలంలో ఉన్న ప్రతి పాఠశాలను సందర్శించి సమస్యలు గుర్తించి ఎస్టిమేషన్ తీసుకొని త్వరగా పంపాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఎంపీడీవో జి తిరుపతి, సూపరింటెండెంట్ , జి శ్రీధర్, , మిషన్ భగీరథ ఏఈ బి స్రవంతి, ఎంపీ ఓ కె భాస్కర్, సీనియర్ రికార్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాదిగలకు రెండు పార్లమెంట్ టిక్కెట్లను కేటాయించాలి

**మోత్కుపల్లి దీక్షకు మాదిగశక్తి మద్దతు తెలిపిన వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సుందర్**



పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 18 అక్షరం న్యూస్

కాంగ్రెస్ పార్టీ రెండు పార్లమెంటు స్థానాలను మాదిగలకు కేటాయించాలని మాజీ మంత్రి వర్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు చేస్తున్న ఒక్కరోజు దీక్ష కార్యక్రమానికి సంపూర్ణ మద్దతును ఇస్తూ పూల మాల వేసి దీక్షను ప్రారంభించిన మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సుందర్ మాదిగ అనంతరం మీడియా తో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 80 లక్షల జనాభా కలిగిన మాదిగ జాతికి తీవ్ర అన్యాయం చేస్తూ మూడు పార్లమెంటు స్థానాలలో ఒక్క పార్లమెంట్ స్థానాన్ని కూడా కేటాయించక పోవడం చాలా దురదృష్టకరమని ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి తప్పును సరిదిద్దుకుని మాదిగలకు రెండు పార్లమెంట్ స్థానాలను మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామని మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సుందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## భారీ మెజారిటీతో రంజిత్ రెడ్డి ని గెలిపిస్తాము

కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్.



శేరిలింగంపల్లి ఏప్రిల్ 18 అక్షరం ప్రతినిధి చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తామని కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

## మాతమ్మ గుడి కూల్చేసిన భూమాఫియాలు ...?





- **నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్**
- **సుఫారీ గ్యాంగ్ తో బెదిరింపులు**
- **కదిలిన జిల్లా గౌడ సంఘాలు**



మెదక్ బ్యూరో,కౌడిపల్లి, ఏప్రిల్ 18(అక్షరం న్యూస్): భూమాఫియాల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది..నకిలీ పత్రాలు సృష్టించి ఒకే సర్వేనంబర్ ను డబ్బుల్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రియల్ వ్యాపారులు... మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని వెంకట్రావ్ పేట కోట ఘోడ పక్కనే ఉన్న పట్టా సర్వేనంబర్ 338 లో గౌడ కులస్తులు 34 గుంటల భూమిని కొనుగోలు చేశారు. అదే సర్వే నంబర్లు గతంలో శౌరీలమ్మ ఎకరా పొలాన్ని కొనుగోలు చేసినట్లు సాదా బాయినామాలు ఉన్నాయి. ధరణి రావడంతో పురాతన కాలంలో ఉన్న వ్యక్తుల పేర్లు బయటకు వచ్చాయి. కొందరు స్థానిక ప్రజాప్రతితులు ఇదే అతనిగా భావించి పాతకాలం నాటి కుటుంబీకుల పేరుతో 338 సర్వే నెంబర్లో ఒక్క ఎకరా పొలం విక్రయించినట్లు అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. ఇదిలా ఉండగా వెంకటరావుపేట్ గ్రామానికి చెందిన గౌడ కులస్తులు 34 గుంటల పొలంలో దేవాలయం తో పాటు మాతమ్మ గుడి ని కూడా నిర్మించారు. రియల్ వ్యాపారు సూపర్ గ్యాంగ్ ను తీసుకొచ్చి ఎల్లమ్మ టెంపుల్ కు ఎదురుగా నిర్మించిన మాతమ్మ ఆలయాన్ని ధ్వంసం చేశారు. ఇది వర్గాల మధ్యన ఘర్షణ ఇవ్వడంతో న్యాయం కావాలంటూ గౌడ కులస్తులు పోలీసులను ఆశ్రయించారు. రియల్ వ్యాపారులు డబ్బుతో అధికారులను తమ వైపు తిప్పుకొని మాతమ్మ టెంపుల్ ఆడవాళ్లు లేకుండా చేశారు. జిల్లా నుండి తరలివచ్చిన గౌడ సంఘ నాయకులు ఆలయ నిర్మాణాన్ని యధావిధిగా నిర్మించకపోతే జిల్లా రాష్ట్ర స్థాయిలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నకిలీలతో డబ్బులు రిజిస్ట్రేషన్ చేసుకున్న పత్రాలు చెల్లవని గౌడ సంఘ నాయకులు పేర్కొన్నారు.

# ఇంద్రవెల్లి పోరాట స్ఫూర్తిని సమరోత్సాహంతో జరుపుకుందాం

భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ ఏప్రిల్ 4

3 ఏళ్ల ఇంద్రవెల్లి పోరాట స్ఫూర్తితో గ్రామాలలో పల్లెలలో బస్తీ లలో ఘనంగా సమరోత్సాహంలను జరుపుకోవాలని రాష్ట్ర కమిటీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తరపున గురువారం నాడు పత్రికలకు లేఖను విడుదల చేశారు. పీపుల్స్ పార్టీ నాయకత్వంలో 1981 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లి లో గిరిజన రైతు కూలీ సంఘం మహాసభ ను జరుపుకొని సభలో అడవి భూముల పట్టాల కోసం ఆదివాసీల సమస్యలపై చర్చించుకోవాలని నిర్ణయించుకొని ప్రభుత్వాన్ని మహాసభ కొరకు అనుమతి కోరినారు. ప్రభుత్వం అనుమతి నిరాకరించడమే కాక 144 సెక్షన్ విధించింది. ఈ విషయం తెలియని గొండు గిరిజనులు ఇంద్రవెల్లి కి లోతట్టు గుడాల నుండి గుంపులు గుంపులుగా మహిళలు పురుషులు పిల్లలు వృద్ధులు మహాసభ కోసం వేలాదిగా ఇంద్రవెల్లి చేరుకున్నారు. మహాసభకు చేరుకున్న గిరిజన గోండు ప్రజలపై ఎలాంటి హెచ్చరికలు చేయకుండా పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు చేసి వందలాది మదిని గాయపరిచి పదుల సంఖ్యలో హత్య చేశారు. (జలియన్ వాలాబాగ్ లో బ్రిటిష్ ప్రభుత్వం ప్రజలపై కాల్పులు చేసి చంపిన విధంగా) ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో ఆగ్రహాన్ని సృష్టించింది. దోపిడీ పాలకవర్గాలు గొండులపై జరిపిన పాశవిక నర మేధాన్ని మేధావులు పౌర హక్కుల సంఘాలు విద్యార్థులు వివిధ సంఘాలు ప్రతిపక్ష పార్టీలు వామపక్ష పార్టీలతో సహా ప్రజలు ముక్తకంఠంతో ఖండించారు. 1982లో గొండులు అమరత్వం చెందిన స్థలంలో పీపుల్స్ వార్ పార్టీ నాయకత్వంలో గిరిజన రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో 120 అడుగుల స్థూపాన్ని నిర్మించింది. ప్రభుత్వం 1886 లో పోలీసులతో స్థూపాన్ని కూల్చివేసి ఇంద్రవెల్లి పోరాట జ్వాలను ఆర్పి వేయాలని చూసింది. ఆదివాసీల నుండి వెల్లువెత్తిన నిరసనలతో ఎన్టీఆర్ ప్రభుత్వం మళ్లీ స్థూపాన్ని నిర్మించి అర్ధ సైనిక బలగాలు పోలీసులతో ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి 144 సెక్షన్ విధించి స్థూపం వద్దకు ఎవరండీ రానీయకుండా నిషేధాజ్ఞలు విధించింది. అయినప్పటికీ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 20 న ఆదివాసీలు నిషేధాజ్ఞలను ధిక్కరిస్తూ పోలీసుల నిర్బంధాన్ని చేదించుకొని స్థూపం వద్దకు చేరుకొని జండాలు ఎగురవేసి ఇంద్రవెల్లి అమర వీరులను స్మరించుకుంటూ రాంజీ గొండు దాద రణమే మీకు మాకు కొమరం భీం పోరు తప్పదు అటూ గెలుపు అంటూ జల్ జంగిల్ జమీన్ అధికారం కై ఇంద్రవెల్లి అమరుల సాక్షిగా పోరాట వారసత్వాన్ని ఇప్పటికీ కొనసాగిస్తూ వారి ఆశయాలను తుదకంటూ కొనసాగిస్తామని శపథ చేస్తూ వారి హక్కుల సాధనకై పోరాడుతున్నారు. పీపుల్స్ వార్ పార్టీపై తీవ్రంగా కొనసాగుతున్న నిర్బంధాన్ని ఎదుర్కొంటూనే గిరిజనుల పోరాటాలకు నాయకత్వం వహించి భూములపై హక్కు కరువు సమస్యల పరిష్కారం సమిష్టి వ్యవసాయం సమిష్టి ఆర్థిక గ్రూపులు కూలి రేట్ల పెంపుదల గిట్టుబాటు ధరల పోరాటం లాంటి పోరాటాలు చేపట్టి గిరిజన కూలి రైతు సంఘాలు గ్రామాలలో అధికారాన్ని నడిపాయి. పార్టీ భూమి భుక్తి విముక్తి నినాదంతో ప్రజలను కదిలించింది. ఆదివాసి ఆదివాసి తర భూములకు వ్యతిరేకంగా గిరిజనుల హక్కుల కోసం పోరాడింది. గిరిజనుల మౌలిక హక్కుల కోసం పోరాడుతూనే వారిని నూతన ప్రజాస్వామిక విప్లవ మార్గంలో సమీకరించింది. గ్రామాలలో ప్రజాధికారం అధికార సంఘాలుగా గ్రామ రాజ్య కమిటీల నిర్మించింది. ఈరోజు దండకారణ్యంలో జనతన సర్కార్లు పనిచేస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలైన బిజెపి కాంగ్రెస్ పార్టీలు సామ్రాజ్యవాద భక్తుల జాతి కంపెనీలకు కార్పొరేట్ శక్తులకు భూస్వామ్య రుణం కుశ దళారి బూర్జువాలకు తలవొగ్గి దోపిడీ పాలకవర్గాలు ఉద్యమ ప్రాంతంలో అణిచివేత దాడులు కొనసాగిస్తున్నారు. ఒకే దేశం ఒకే మతం ఒకే భాష నినాదాలతో బిజెపి ఆర్ఎస్ఎస్ ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఏజెన్సీ ఏరియాలో రామ మందిరాల నిర్మాణాలను ప్రోత్సహిస్తూ హిందూ రాష్ట్ర స్థాపనకై దూకుడుగా ఆదివాసీల పోరాటాల చరిత్రను వక్రీకరిస్తున్నాడు. గత 43 సంవత్సరాల చరిత్రను పరిశీలిస్తే అదిలాబాద్ జిల్లా ప్రజల విప్లవోద్యమానికి అంకితమై అనేక త్యాగాలు చేశారు. అనేక మంది విప్లవ కార్యకర్తలు పోలీసుల ఎన్కౌంటర్ లో అమరులైనప్పటికీ జిల్లా ప్రజలు పోరాట రంగాల ఉజ్వలమైన చరిత్రను నిర్మించుకుంటున్నారు. ఇంద్రవెల్లి గాయాలు మానినా గుర్తులు మాసి పోలే. ఇంద్రవెల్లి పోరాట మహోజ్వల నేటికి నివురు గప్పిన నిప్పులా రగులుతూనే ఉంది. ఆదివాసీల హక్కు జల్ జంగిల్ జమీన్ ఇజ్జత్ అధికారం దక్కేంత వరకు ఉద్యమ జ్వాల నిరంతరం ద్వేధీప్యమానంగా జ్వలిస్తూనే ఉంటుంది. ఇంద్రవెల్లి అమరుల పోరాట స్ఫూర్తితో ఆదివాసీలు ఆదివాసేతరులు కవులు కళాకారులు మేధావులు ప్రజా సంఘాలు ఐక్యమవుతూ కింద డిమాండ్ల సాధనకై పోరాడండి.అడవి నుండి ఆదివాసీల గెంటి వేతకు వ్యతిరేకంగా పోడు భూముల పట్టాలకై పోరాడండి. 1/70 చట్టం పిసా చట్టం ఐదవ షెడ్యూల్ జీవో నెంబర్ త్రీ నీ అమలు చేయాలి. 2006 అడవి హక్కుల చట్టాన్ని అమలు చేయాలి. ఆదివాసి గూడాలలో ఎత్తివేసిన పాఠశాలలను పునరుద్ధించాలి. గిరిజన యూనివర్సిటీలను నిర్మాణం చేయాలి. ఆదివాసీలనే ఉపాధ్యాయులుగా నియమించాలి. ప్రత్యేక డీఎస్సీ తో ఆదివాసీ ప్రాంతాలలో ఆదివాసి యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాలి. 29 శాఖలలో ఉన్న జీవోలను చట్టం చేసి ఆ శాఖలలో ఉన్న ఉద్యోగాలను ఆదివాసీలను నియమించాలి. ఆదివాసి గ్రామాలలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి. జిల్లా మండల కేంద్రాలలో ఆదివాసీలకు ఇంటి స్థలాలను మంజూరి చెయ్యాలి. అడవిని ధ్వంసం చేస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తూ ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులను ఇనుప కనులను పెద్ద ప్రాజెక్టులను రద్దు చేయాలి. కవ్వాల టైగర్ జోన్ ను ఎత్తివేయాలి. ఓపెన్ కాస్ట్ లో భూమి కోల్పోయిన ఆదివాసీలకు పునరావాసం కల్పించాలి. పోలీస్ ఫారెస్ట్ అధికారులు దాడులను ఆపి వేయాలి. అడవి ప్రాంతంలో ఉన్న నాన్ ఏజెన్సీ గ్రామాలను ఏజెన్సీ గ్రామాలుగా గుర్తించాలి. ఆదివాసి సమస్యల పరిష్కారానికై పోరాడుతున్న ఆదివాసి హక్కుల కార్యకర్తలపై ప్రజాస్వామిక వాదులపై మేధావుల పై నమోదైన ఉపా కేసులను ఎత్తివేయాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరణ కు వ్యతిరేకంగా పోరాడండి. బ్రాహ్మణీయ హిందుత్వం మతోన్మాద ఫాసిస్టు బిజెపి మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కుట్రలను ఎండ కట్టండి.జల్ జంగిల్ జమీన్ ఇజ్జత్ అధికారం దక్కే వరకు ఇంద్రవెల్లి అమరవీరుల స్ఫూర్తితో పోరాడుతూ దోపిడీ పాలక వర్గాల ప్రభుత్వాలను కూల్చివేసి నూతన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ పలు డిమాండ్లతో కూడిన లేఖను తెలంగాణ రాష్ట్ర కమిటీ భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు పార్టీ పేరిట పత్రికలకు లేఖను విడుదల చేశారు.

## శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ లో శ్రీరామనవమి వేడుకలు

శేరిలింగంపల్లి ఏప్రిల్ 18 అక్షరం ప్రతినిధి కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలలో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రైమరీ విద్యార్థి విద్యార్థిని వేషధారణలో అలరించారు .5, తరగతి విద్యార్థిని సీతాదేవిగా జల్లేస్రసిని , రాముడి గా టి, ధ్రువన్ తేజ్, లక్ష్మణునిగా వి, వర్షిత్ , హనుమంతుడిగా 4, తరగతి విద్యార్థి అఖిల్ పోషించారు. ప్రిన్సిపాల్ భావన మాట్లాడుతూ. విద్యార్థులను అభినందించారు రామాయణం గురించి రాముడు ఒక్క ఆదర్శ జీవనం గురించి ఏక పత్ని వృతుడు పితృవాక్య పరిపాలకుడు గా , సకల గుణాభిరాముడు గా ఖ్యాతి పొందిన రామాయణ గాధ గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కామేశ్వరి, శ్రీదేవి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.



# జకర్తలో జరుగుతున్న ఐఎల్ఓ కాన్ఫరెన్స్లో ఐఎన్టీయూసీ తరపున బాబర్ నివేదిక




జ్యోతి నగర్ ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గత రెండు రోజులుగా ఇండోనేషియా రాజధాని జకర్తలో ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సబ్ కమిటీ కాన్ఫరెన్స్లో పాల్గొన్న ఐఎన్టియుసి సీనియర్ సెక్రటరీ ఎన్టిపిసి ఎంబీసీ మెంబర్ బాబర్ సలీం పాషా తన నివేదిక సమర్పించారు. ప్రీ ఇంటర్నేషనల్ లేబర్ కాన్ఫరెన్స్కు మీటింగ్కు నన్ను ఆహ్వానించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కార్మిక చట్టాలు ఏమాత్రం కార్మికులకు అనుకూలంగా లేవని అన్నారు. ఆయన సమర్పించిన నివేదిక. కొత్త లేబర్ కోడ్లు: దేశం ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటున్నప్పుడు కొత్త లేబర్ కోడ్లను భారత ప్రభుత్వం దూకుడుగా ముందుకు తెచ్చింది. కార్మిక మార్కెట్ను సమన్వయం చేసే పేరుతో వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరచడానికి కష్టపడి సంపాదించిన కార్మిక చట్టాలు 4 లేబర్ కోడ్లుగా హేతుబద్ధీకరించబడ్డాయి.ఈ లేబర్ కోడ్లు కార్మికుల చట్టబద్ధమైన రక్షణను తీసివేస్తున్నాయి, వారి సామాజిక భద్రత, చట్టపరమైన నిబంధనలను పలుచన చేస్తాయి మరియు అనధికారిక కార్మికులు, ప్రధానంగా మహిళలను మినహాయించాయి. లేబర్ ఇన్స్పెక్షన్ పరిధిని తగ్గించడం ద్వారా లేబర్ కోడ్లు అమలు యంత్రాంగాన్ని బలహీనపరిచాయి. వ్యాపార సౌలభ్యాన్ని సులభతరం చేసే విధంగా ఈ మార్పులను యజమానులు స్వాగతించారు, అయితే దేశంలోని ప్రధాన 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు (%జుఖ%లు) ఈ కోడ్లను నిరంతరం వ్యతిరేకిస్తూనే ఉన్నాయి, ఎందుకంటే ఈ కోడ్లు వేతనాలను తగ్గిస్తాయి, కిరాయి మరియు కాల్పులు మరింత సులభతరం చేస్తాయి. పని పరిస్థితులు.కార్మిక సంఘాలను సంప్రదించకుండానే కార్మిక చట్టాల్లో మార్పులు చేయడం %×ూా% కన్వెన్షన్ 144ను ఉల్లంఘించిందని జాయింట్ సెంట్రల్ ట్రేడ్ యూనియన్ ఐఎల్ఓ దృష్టికి తీసుకొచ్చింది.సమ్మె చేసే హక్కు లేదు: అన్ని సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు ప్రపంచవ్యాప్తంగా సమ్మె హక్కు కోసం పోరాడుతున్నాయి అంతర్జాతీయ కార్మిక సంస్థ (%×ూా%) యొక్క పాలకమండలి హక్లోని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని సమ్మె చేసే హక్కుపై వివాదాన్ని సూచించడానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. . నవంబర్ 10 మరియు 11 తేదీల్లో జరిగిన పాలకమండలి యొక్క ప్రత్యేక సెషన్ తర్వాత ఈ నిర్ణయం వచ్చింది, ఈ సమయంలో అంతర్జాతీయ న్యాయస్థానానికి అత్యవసరంగా కేసును సమర్పించడానికి అనుకూలంగా ప్రతినిధులు ఓటు వేశారు.గత 10 సంవత్సరాలుగా ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (%×ూజ%) లేదు, ప్రస్తుత %చీణూా% ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి, ఈ ప్రభుత్వం ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (%×ూజ%) నిర్వహించలేదు.

ట్రేడ్ యూనియన్లు ఇప్పటికీ చాలా సానుకూలంగా ఉన్నాయి. ఈ చీకటి రోజుల్లో కూడా, వారు స్థిరమైన వ్యాపారంతో పాటు కార్మికుల హక్కులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉత్ప్రేరకం వలె పాల్గొనాలనుకుంటున్నారు మరియు మనం ఇప్పుడు సమ్మిళిత వృద్ధి మరియు హరిత ఆర్థిక వ్యవస్థపై దృష్టి పెట్టాలి. ఎందుకంటే దాని ఏకైక ట్రేడ్ యూనియన్లు కార్మికులను శక్తివంతమైన, సామూహిక వాయిస్గా కలిసి రావడానికి వీలు కల్పిస్తాయి, వారి సభ్యుల కోసం సామూహిక బేరసారాల ఒప్పందాల ద్వారా చర్చలు జరుపుతాయి మరియు న్యాయమైన వేతనం మరియు పని పరిస్థితులను పొందడం కోసం సామాజిక సంభాషణల ద్వారా వారిని కాపాడతాయి. ట్రేడ్ యూనియన్లు వివక్షపై చురుకుగా పోరాడతాయి మరియు పనిలో సమాన అవకాశాలను ప్రోత్సహించడంలో సహాయపడతాయి. - కార్మికులు ఆరోగ్యంగా, మెరుగైన నైపుణ్యం ఉన్నవారు మరియు ఫిర్యాదులను పరిష్కరించగల సామర్థ్యం ఉన్న అధిక-నమ్మకమైన కార్యాలయాలను నిర్మించడంలో యూనియన్లు సహాయపడతాయి - ఇవన్నీ మరింత నిబద్ధత మరియు ఉత్పాదక శ్రామికశక్తికి దారితీస్తాయి. కార్మిక సంఘాలు ఆర్గనైజింగ్లో వినూత్న పద్ధతులను అన్వేషించాలి

మరియు వ్యక్తులు, గిగ్ వర్కర్లు, క్రౌడ్ వర్కర్లు, ప్లాట్ఫారమ్లను ఏకం చేయండి కార్మికులు, స్వయం ఉపాధి, గృహ ఆధారిత, అవుట్సోర్స్ మరియు అనధికారికకార్మికులు, మాన్యువల్ స్కావెంజింగ్లో అనిశ్చిత కార్మికులు, . సెజ్లోని కార్మికులు, గిగ్ మరియు ప్లాట్ఫారమ్ వర్కర్స్తో పాటుసాధారణ కార్మికులు. మహమ్మారి అనంతర విద్య యొక్క పూర్వ దశను కలిగి ఉన్నందున, మేము యువతకు శ్రమ గౌరవానికి భరోసా ఇవ్వాలి, మాకు శ్రామిక శక్తి విలువను తగ్గించకుండా నేరుగా సేవ చేసే నమూనా ఏర్పరచాలి. తదితర అంశాలు నివేదించారు.

# మండల గౌడ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

- సంఘ భవనానికి 11 లక్షల విలువ గల స్థలం కేటాయించిన చిదుగు రాధా - గోవర్ధన్ గౌడ్
- భవన నిర్మాణానికి ఐదు లక్షల విరాళం అందజేసిన మండల అధ్యక్షులు గంట కార్తీ గౌడ



రాజన్న సిరిసిల్ల జిల్లా:/ఎల్లారెడ్డిపేట/అక్షరం న్యూస్ /ఏప్రిల్ :18

మండల కేంద్రంలోని హెచ్.పి పెట్రోల్ బంకు సమీపంలో మండల గౌడ సంఘ భవనానికి గౌడ కులస్తుల ఆధ్వర్యంలో చిదుగు రాధా - గోవర్ధన్ గౌడ్ లు భూమి పూజ నిర్వహించారు. గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ...ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మండల గౌడ సంఘ భవన నిర్మాణ కల నేటితో నెరవేరిందని, ఎన్నో పార్టీలు అధికారంలో ఉన్న మండల గౌడ సంఘ భవన నిర్మాణానికి ఎవరు సహకరించలేదని,గౌడ కులస్తుల కోరిక మేరకు కుల బాంధవులను ఏకధాటిపై తీసుకురావాలని ఉద్దేశంతో నిర్ణయించుకున్న గోవర్ధన్ గౌడ్ సుమారు 11 లక్షల విలువ గల 310 గజల స్థలాన్ని గౌడ కులస్తులకు అప్పగించి, గౌడ సంఘం పేరుపైన బాండ్ పేపర్ రాసి అప్పగించారు.ఈ యొక్క స్థలాన్ని నిర్వీర్యం చేయకుండా ప్రతి ఒక్కరు భవన నిర్మాణానికి పూనుకోవాలని, మండల అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్ పెద్ద మనసు చేసుకొని భవన నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చినందుకు సంతోషంగా ఉందని, కార్తీక్ గౌడ్ ను ఆదర్శంగా తీసుకొని దాతలు ముందుకు రావాలని,అలాగే కుటుంబానికి 500 చొప్పున జమ చేసి నిర్మాణానికి పూనుకోవాలని, అన్ని పార్టీలను గౌరవించాలని నిర్మాణానికి ఏ పార్టీ సహకరించిన నిరాకరించవద్దు అని భవిష్యత్తులో కూడా గౌడ కులస్తులకు అండగా ఉంటానని, నిర్మాణం వెంటనే ప్రారంభించి సంవత్సరంలోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు, గౌడ కులస్తులు చిదుగు రాధా- గోవర్ధన్ గౌడ్ ను సన్మానించి, సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంట కార్తీ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, ఆకుల మురళీమోహన్ గౌడ్, ఉపాధ్యక్షులు కోల నారాయణ, కదిరి అంజాగౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి సుధాకర్ గౌడ్, డైరెక్టర్లు,మాజీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ గౌడ్, గ్రామ ప్రెసిడెంట్లు, గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారులి

# ఎండ తీవ్రత దృశ్యా కాలనీ వాసులకు నీటి కొరత లేకుండా చూడాలి

**సివిల్ ఎ.జీఎం కు వినతిపత్రం అందించిన ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు నాయకులు**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.18/ అక్షరం న్యూస్బీ ఎండ తీవ్రత దృశ్యా సింగరేణి కాలనీ వాసులకు నీటి కొరత లేకుండా చూడాలని ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్, ఫిట్ కార్యదర్శి శనిగరపు కుమారస్వామి, మరియు ఐఎన్టియుసి నాయకులు సివిల్ ఏ.జి.ఎం శ్రీ రామకృష్ణ తో సివిల్ డిపార్ట్మెంట్లో ఉన్న సమస్యలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగ ఐఎన్టియుసి నేతలు మాట్లాడుతూ వీ.కే 7 మైన్ మూతపడ నున్నందున మైన్ నుండి వచ్చే నీళ్లు నిలిచిపోవడంతో ధన్బాద్ జీడి మామిడి తోటలో బోర్వెల్ వేసి అక్కడనుండి నీటి సరఫరా చేయడం జరుగుతుందని, ఇదే విధంగా కాలనీలలో సమయానికి నీళ్లు ఇచ్చే విధంగా చూడాలని, ఎండ తీవ్రత ఎక్కువ ఉండటం వల్ల కాలనీ వాసులకు నీటి కొరత వల్ల ఇబ్బంది కలగకుండా త్రాగునీరు ఇవ్వాలని కోరారు. అలాగే పంపు మరియు వాల్వ్ ఆపరేటర్ గా యాక్టింగ్ చేసిన ఉద్యోగులకు ప్రమోషన్ ఇచ్చే విధంగా చూడాలని, ఈ సందర్భంగా సివిల్ ఎ.జి.యం ను కోరడమైనది. ముందుగా ఎ.జి.యం మాట్లాడుతూ ఐఎన్టియుసి లో కొత్తగా ఎన్నికైన కమిటీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులు పని స్థలాల్లో రక్షణతో పని చేసే విధంగా కృషి చేయాలని, ఉద్యోగుల సంక్షేమంలో సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల పక్షాన ఉండి కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తామని, ఉద్యోగులకు సంబంధించిన సమస్యలపై ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు, ఫిట్ కార్యదర్శులు శనగరపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి,కే. నటరాజ్, ఐఎన్టియుసి నాయకులు మంగ రమేష్, భాను కమల్,లెనిన్ బాబు, గుబ్బల భాస్కరరావు, మల్లికా ర్జునరావు, రంగినేని వెంకటేశ్వర రావు, చిట్టిబాబు, దివ్యభారతి, హరిత, రహీ మున్నీసబేగం, ఫిట్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## జన జాతర భారీ బహిరంగ సభకు తరలిరండి...

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం**



భద్రాద్రికొత్తగూడెం,పినపాక, ఏప్రిల్18(అక్షరంన్యూస్):

మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే జన జాతర సభకు భారీగా తరలిరావాలని కాంగ్రెస్ శ్రేణులకు ప్రజలకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం పిలుపునిచ్చారు. గురువారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేపు జరగబోయే మానుకోట జన జాతర భారీ బహిరంగ సభకు మహబూబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా తమ నామినేషన్ ను మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయంలో సమర్పిస్తున్న సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహబూబాబాద్ జన జాతర భారీ బహిరంగ సభకు విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గట్ల శ్రీనివాస్ రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, బుల్లి రెడ్డి, సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు, కృష్ణంరాజు, బండారు సాంబశివరావు, వారా శంకర్, శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సుందరం ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబానికి సాయం



పెద్దపల్లి /కమాన్పూర్ / ఏప్రిల్ 18 / అక్షరం న్యూస్ : - మండల కేంద్రంలోని శుభాష్ నగర్ కి చెందిన బొంగోని వెంకటేష్ అనారోగ్యంతో ఇటీవల మరణించిన విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా 25కేజీల బియ్యం వారి కుటుంబానికి అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, కన్నూరి నగేష్, గెల్లు లింగయ్య, కామ సంతోష్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకు కృషి చేద్దాం.!

**తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక**



శేరిలింగంపల్లి ఏప్రిల్ 18 అక్షరం ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో పార్లమెంటు లోకసభ ఎన్నికల పురస్కరించుకొని ఉమ్మడి రాష్ట్రాల్లో, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఎంపీ అభ్యర్థులను మన ఓటు మనకి నినాదంతో గెలిపించుకోవాలని ఇంతకుముందు పత్రికా సమావేశంలో పేర్కొనడం జరిగింది. చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి ప్రముఖ బిసి నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని బీసీ ఐక్యవేదిక ముఖ్య నాయకులు కలిసి ఎంపీ ఎలక్షన్ల సందర్భంగా సుధీర్ఘంగా చర్చించడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీలకు రాజ్యాధికారమే ఏకైక ముఖ్యమని కాసానికి తెలియజేయడం జరిగింది. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కూడా పార్టీ బీఫామ్ వచ్చిన తర్వాత ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో ముఖ్య కార్యకర్తలు, అభిమానులతో సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించుకుని ప్రణాళిక ప్రకారం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీసీ ఎస్సీ ఎస్టీలకు మైనార్టీలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రచారంలోని నిమగ్నం అవుదామని బిసి ఐక్యవేదిక నాయకులకు అధ్యక్షులకు తెలుపడం. తెలుగు రాష్ట్రాల చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు రామచందర్ యాదవ్ జేఏసీ ప్లానింగ్ ప్రకారం తెలుగు రెండు రాష్ట్రాల్లో కూడా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీసీ అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, లింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్, మెదక్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, అశోక్ యాదవ్ ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## సారంగదరియా చిత్రం నుంచి సాగ్ విడుదల

/ ఏప్రిల్ 18 / అక్షరం న్యూస్

టాలీవుడ్ సీనియర్ నటుడు రాజా రవీంద్ర ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'సారంగదరియా'. ఈ సినిమాతో పద్మారావు అబ్బిశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సైజా క్రియేషన్స్పై ఉమాదేవి, శరత్చంద్ర నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే ప్రమేషన్స్లో భాగంగా ఇప్పటికే సినిమా నుంచి 'అందుకోవా..' అంటూ సాగే పాటను విడుదల చేయగా యూత్ను ఆకట్టుకుంటుంది. ఇప్పుడు తాజాగా హీరో శ్రీవిష్ణు చేతుల మీదుగా మేకర్స్ టీజర్ విడుదల చేయించారు. మధ్యతరగతి కుటుంబంలో జరిగే చిన్ని చిన్ని ఎమోషన్స్, గొడవలు, ప్రేమ, కుటుంబ భావోద్వేగాలు ఇలా అన్ని ఎలిమెంట్స్ కలిపితే ఎలా ఉంటుందో ఈ టీజర్ అలా సాగింది. రాజా రవీంద్ర చాలా రోజుల తర్వాత ఈ సినిమాలో తండ్రి పాత్రలో కొత్తగా కనిపిస్తున్నాడు. శ్రీకాంత్ అయ్యంగార్, శివ చందు, యశస్విని, మొయిన్, మోహిత్, నీల ప్రియా, కాదంబరి కిరణ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎం.ఎబెనెజర్ పాల్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మాటలు: వినయ్ కొట్టి, కెమెరా: సిద్ధార్థ స్వయంభు.

# కొడుకు పుట్టాక మార్పు వచ్చిందన్న నిఖిల్



ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

తండ్రి అయిన తర్వాత తనలో ఎంతో మార్పు వచ్చిందని హీరో నిఖిల్ అన్నారు. వరుస చిత్రాలతో బిజీగా ఉన్నా.. ఇంట్లో వాళ్లతో సమయం గడపడానికే ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తన కుమారుడి కోసం కొన్ని అలవాట్లను మార్చుకున్నట్లు తెలిపారు. 'మా అబ్బాయి పేరు ధీర సిద్దార్థ్. వాడు పుట్టిన దగ్గర నుంచి తన కోసమే సమయాన్ని కేటాయిస్తున్నాను. ఎంతో త్వరగా పెరుగుతున్నట్లు అనిపిస్తుంది. పిల్లాడి బాధ్యతను పంచుకోవడానికి నావంతు ప్రయత్నం చేస్తున్నాను. వారానికి ఒక్కసారైనా పార్టీకి వెళ్లడం నాకు అలవాటు. ఇప్పుడు పూర్తిగా వెళ్లడం మానేశాను. తల్లిదండ్రులుగా మారిన తర్వాత కొన్ని అలవాట్లను వదులుకోవాల్సి వస్తుంది. పిల్లల్ని మంచి వాతావరణంలో పెంచాలంటే కొన్నిటికి దూరం కావాలి. ఇప్పుడు నేను అన్నిరకాలుగా ఆనందంగా ఉన్నాను. నా జీవితం ఇలా ఉంటుందని 15 ఏళ్ల క్రితమే ఎవరైనా చెబితే ఇన్ని సంవత్సరాలు ఇంత ఒత్తిడికి గురయ్యేవాడిని కాదు' అని చెప్పారు. ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభు'లో నటిస్తున్నారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. సంయుక్తా మేనన్ కథానాయిక. నభానటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో నిఖిల్ ఓ యోధుడిగా కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం తను ఇప్పటికే మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. దీని తర్వాత 'కార్తికేయ3'లో నటించేందుకు సిద్ధమవుతున్నారు.

## అభినవ్ గోమఠం..మై డియర్ దొంగ

ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

ఈ నగరానికి ఏమైంది ఫేమ్ అభినవ్ గోమటం హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ మై డియర్ దొంగ సర్వజ్ఞ కుమార్ డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఆహా ఓటీటీలో రిలీజ్ కాబోతోంది.రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ గా రాబోతున్న మై డియర్ దొంగలో అభినవ్ గోమటంకి జోడీగా శాలిని కొండెపూడి హీరోయిన్‌గా నటించింది.ఈ మూవీ రేపటి నుంచి స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్.ఇంట్లోకి వచ్చిన దొంగ దొంగతనం చేస్తూ ఓ అమ్మాయికి దొరికితే వాడి కష్టాలు చెప్పి ఆ అమ్మాయికి ఫ్రెండ్?గా ఎలా మారాడు? ఆ తర్వాత ఏం జరిగింది అనేది సరికొత్త కాన్సెప్ట్?తో..ఫన్నీగా ఉండబోతున్నట్టు చూపించారు.మై డియర్ దొంగ సినిమా మొత్తం అభినవ్ కామెడితో కడుపుబ్బా నవ్వించబోతున్నాడని ట్రైలర్ ను చూస్తే అర్థమవుతోంది.అమ్మ బాబోయ్..దొంగోడు!మీ నవ్వులు దోచేందుకు 'ట్రైలర్' తో వచ్చాడు అనే ట్యాగ్‌తో రిలీజ్ చేసిన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది

ఇప్పటివరకు ప్రేక్షకులు అడవి దొంగ విన్నారు.టక్కరి దొంగ విన్నారు.జేబు దొంగ విన్నారు.కానీ మై డియర్ దొంగ ఎవరో తెలియాలంటే..రేపు ఆహా ఓటీటీలో రిలీజ్ అవుతోన్న..మై డియర్ దొంగ సినిమా చూడాల్సిందే అంటూ ట్యాగ్ ఇచ్చారు. దీంతో ప్రేక్షకులు అభినవ్ గోమటం చేసే సరదా సన్నివేశాలు ఎలా ఉండబోతు న్నాయో అని ఆసక్తిగా ఉన్నారు.అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ ప్రజెంటర్‌గా వ్యవహరిస్తోన్న ఈ సినిమాను మహేశ్వర్ రెడ్డి నిర్మించాడు.అజయ్ అరసాడా మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రాన్ని..డైరెక్ట్‌గా ఆహా ఒరిజినల్ మై డియర్ దొంగను రూపొందించినట్లు సమాచారం.

## ఆది చిత్రం..కృష్ణ ఫ్రమ్ బృందావనం

ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

టాలీవుడ్ యువకథానాయకుడు ఆది సాయికుమార్ కొత్త చిత్రం మొదలుపెట్టాడు. తనకు చుట్టాలబ్బాయి వంటి మంచి హిట్ సినిమాను అందించిన దర్శకుడు వీరభద్రమ్ చౌదరితో మరో సినిమా చేయబోతున్నాడు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. దిగంగనా సూర్యవంశీ కథనాయికగా నటిస్తుంది. లక్ష్మీ ప్రసన్న ప్రొడక్షన్స్ బ్యానర్ మీదా తూము నరసింహా, జామి శ్రీనివాసరావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రానికి 'కృష్ణ ఫ్రమ్ బృందావనం' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. గురువారం పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది ఈ ప్రాజెక్ట్. ఇక ఈ వేడుకకు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి, విలక్షణ నటుడు, డైలాగ్ కింగ్ సాయి కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి

సినిమా మంచి విజయం సాధించాలని కోరుకున్నారు. మురళీధర్ గౌడ్, 30 ఇయర్స్ పృథ్వీ, రఘు బాబు, అవినాష్, రచ్చ రవి, అశ్విని, శ్రీ దేవి, అలేక్య, స్నేహ, పద్మ, గిరిధర్, గోవర్ధన్, మాస్టర్ రిత్విక్, వెంకట్ నారాయణ, గురు రాజ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తుండగా.. రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కానున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఇక ఈ సినిమాకు అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నాడు.


## సారంగదరియా చిత్రం నుంచి సాగ్ విడుదల

ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

టాలీవుడ్ సీనియర్ నటుడు రాజా రవీంద్ర ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'సారంగదరియా'. ఈ సినిమాతో పద్మారావు అబ్బిశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సైజా క్రియేషన్స్‌పై ఉమాదేవి, శరత్‌చంద్ర నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే ప్రమేషన్స్‌లో భాగంగా ఇప్పటికే సినిమా నుంచి 'అందుకోవా..' అంటూ సాగే పాటను విడుదల చేయగా యూత్‌ను ఆకట్టుకుంటుంది. ఇప్పుడు తాజాగా హీరో శ్రీవిష్ణు చేతుల మీదుగా మేకర్స్ టీజర్ విడుదల చేయించారు. మధ్యతరగతి కుటుంబంలో జరిగే చిన్ని చిన్ని ఎమోషన్స్, గొడవలు, ప్రేమ, కుటుంబ భావోద్వేగాలు ఇలా అన్ని ఎలిమెంట్స్ కలిపితే ఎలా ఉంటుందో ఈ టీజర్ అలా సాగింది. రాజా రవీంద్ర చాలా రోజుల తర్వాత ఈ సినిమాలో తండ్రి పాత్రలో కొత్తగా కనిపిస్తున్నాడు. శ్రీకాంత్ అయ్యంగార్, శివ చందు, యశస్విని, మొయిన్, మోహిత్, నీల ప్రియా, కాదంబరి కిరణ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎం.ఎబెనెజర్ పాల్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మాటలు: వినయ్ కొట్టి, కెమెరా: సిద్దార్థ స్వయంభు.

# కబీర్ సింగ్‌లో నటించి తప్పుచేశా :ఆదిల్

### ఆ రోల్ ఇచ్చి తప్పు చేశానన్న దర్శకుడు



ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

'కబీర్‌సింగ్'లో కాలేజీ డీన్ పాత్ర పోషించిన బాలీవుడ్ సీనియర్ నటుడు అదిల్ హుస్సేన్‌పై దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయన్ని తన చిత్రంలోకి తీసుకున్నందుకు బాధగా ఉందన్నారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. దాదాపు ఐదేళ్ల క్రితం విడుదలైన సినిమాలో నటించిన నటుడిపై సందీప్ ఎందుకు ఇప్పుడు ఆగ్రహం వ్యక్తంచేశారంటే.. అదిల్ హుస్సేన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూ లో పాల్గొన్నారు. 'కబీర్ సింగ్'ను ఉద్దేశించి షాకింగ్ కామెంట్స్ చేశారు. 'ఇప్పటివరకూ నా సినీ కెరీర్‌లో 'ఎందుకు నటించానా?' అని ఫీలైన చిత్రం ఒక్కటే. అదే 'కబీర్ సింగ్'. అందులో కాలేజీ డీన్‌గా వర్క్ చేశా. ఎన్నిసార్లు నో చెప్పినా.. ఒకేఒక్క రోజు షూట్‌కు రమ్మని అడిగారు. పెద్ద మొత్తంలో పారితోషికం ఇవ్వడానికి కూడా సిద్ధమయ్యారు. దాంతో వెళ్లి చెప్పిన సీన్ యాక్ట్ చేసి వచ్చేశా. ఆ సీన్ మంచిగా అనిపించింది. సినిమా కూడా అలాగే ఉంటుందని భావించా. విడుదలయ్యాక ఆ సినిమా చూసి.. 'ఇలాంటి చిత్రంలో ఎందుకు నటించానా? అని ఇబ్బందికరంగా ఫీలయ్యా. స్నేహితుడితో కలిసి సినిమా చూడ్డానికి వెళ్లిన నేను మధ్యలోనే బయటకు వచ్చేశా. ఆ సినిమా చూడమని నా భార్యకు కూడా చెప్పలేదు. ఒకవేళ ఆమె కనుక చూసి ఉంటే నన్ను తిట్టేది అని చెప్పారు. తాజాగా ఈ వ్యాఖ్యలు సందీప్ దృష్టికి వచ్చాయి. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. మీరు గొప్పగా భావించి నటించిన 30 చిత్రాలతో రాని గుర్తింపు.. ఎందుకు నటించానా? అని ఫీలవుతున్న ఈ ఒక్క బ్లాక్‌బస్టర్‌తో మీ సొంతమైంది. నటనపై అభిరుచి కంటే దురాశ ఎక్కువగా ఉన్న మిమ్మల్ని నా సినిమాలోకి తీసుకున్నందుకు ఇప్పుడు బాధ పడుతున్నా. ఇకపై మీరంత సిగ్గుపడకుండా ఉండేలా నేను చేస్తా. ఆ సినిమాలో మీ స్థానాన్ని ఏఐ సాయంతో ఫిల్ చేస్తా' అని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

# విడుదలకు ముందే పుష్పది రూల్-2 రికార్డులు




### విడుదలకు ముందే పుష్పది రూల్-2 రికార్డులు

'పుష్ప-2 ది రూల్' సినిమా కోసం ప్రేక్షకలోకం ఏ విధంగా ఎదురుచూస్తుందో తెలియంది కాదు. 'పుష్ప ది రైజ్' తో ప్రపంచ సినీ ప్రేమికులను అలరించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ . 'పుష్ప 2 ది రూల్'తో నిజంగా రూల్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి వినబడుతోన్న బిజినెస్ వార్తలు చూస్తుంటే.. ఇది కదా రూల్ అంటే.. అని అల్లు అర్జున్ ఫ్యాన్స్ కాలర్ ఎగరేస్తున్నారు. రీసెంట్‌గా అల్లు అర్జున్ బర్త్‌డేని పురస్కరించుకుని విడుదల చేసిన టీజర్ రికార్డులు క్రియేట్ చేసి యూట్యూబ్‌లో ట్రెండ్‌సెట్టర్‌గా నిలిస్తే.. తాజాగా ఈ చిత్ర డిజిటల్ రైట్స్ ఆల్ టైమ్ రికార్డ్ ధరకు అమ్ముడైనట్లుగా పరిశ్రమవర్గాల్లో టాక్ నడుస్తోంది.

ఇప్పటికే 'పుష్ప2 ది రూల్' సినిమా నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌ను రికార్డు స్థాయిలో రూ. 200 కోట్లకు అనిల్ తడాని సొంతం చేసుకున్నట్లుగా తెలుస్తుండగా.. ఇప్పుడు డిజిటల్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ సంస్థ రూ. 250 కోట్ల వరకు కోట్ చేసినట్లుగా సినీ సర్కిల్స్‌లో ఓ వార్త వైరల్ అవుతోంది. ఇది నిజమే అయితే మాత్రం అల్లు అర్జున్ ఆల్ టైమ్ రికార్డ్ సాధించినట్టే. ఇంతకు ముందు రూ. 170 కోట్లతో ఆర్ఆర్ఆర్ సినిమా పేరు మీద ఈ రికార్డ్ ఉంది. ఆ రికార్డును చెరిపేస్తూ.. 'పుష్ప 2 ది రూల్' అన్ని భాషలకు కలిపి డిజిటల్ రైట్స్ రూ. 300 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉన్నట్లుగా టాక్ వినబడుతోంది. దీంతో.. ఇదొక్కటి చాలు.. పుష్పరాజ్ రూల్, రూలింగ్‌పై ఎలాంటి క్రేజ్ ఉందో చెప్పడానికి.. అనేలా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తుండటం విశేషం. ఐకాన్‌స్టార్ నటన, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, మైత్రీ నిర్మాణ విలువలు, దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్.. ఇలా ప్రతీది 'పుష్ప' సినిమాను ప్రపంచానికి చేరవేశాయి. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పుష్పరాజ్ ఆడే గంగమ్మ జాతర కోసం.. సినీ ప్రపంచమే వెయిట్ చేస్తుందంటే.. అస్సలు ఆశ్చర్యపోవాల్సిన అవసరమే లేదు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పనులన్నీ శరవేగంగా జరుగుతున్నట్లుగా రీసెంట్‌గానే మేకర్స్ ప్రకటించారు.

# రాజాసాబ్ చిత్రీకరణలో ఆలస్యం




అగ్ర నటుడు ప్రభాస్ చాలా సినిమాలతో చాలా బిజీగా వున్నారు. ఒకపక్క 'కల్కి 2898ఏడి' ముగింపు దశలో వుంది ఆ సినిమాకోసమని విదేశాలకు కూడా వెళ్లి వచ్చారు, ఇంకోపక్క 'సలార్ 2' షూటింగ్ కూడా చెయ్యాలి. ఈ రెండు సినిమాలు ఇలా ఉంటే ఇంకో సినిమా 'ది రాజా సాబ్' సినిమా కూడా చిత్రీకరణ ఎప్పుడో మొదలైంది. ఈ సినిమాకి మారుతి దర్శకుడు, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు. జనవరిలో ఈ సినిమా నుండి ప్రభాస్ మొదటి చిత్రాన్ని కూడా విడుదల చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న సంగతి అందరికీ తెలిసిన విషయమే.

అయితే ఇప్పుడు ఈ సినిమా చిత్రీకరణ చాలా నత్త నడకగా సాగుతోందని పరిశ్రమలో టాక్ నడుస్తోంది. ఎందుకంటే సంజయ్ దత్ ఒకరోజు చిత్రీకరణలో పాల్గొంటే ఇంకో రోజు తనకి వొంట్లో బాగోలేదని చిత్రీకరణకు రావటం లేదని తెలుస్తోంది. అదీ కాకుండా సంజయ్ దత్ కి సహాయకులుగా చాలామంది వున్నారని, వాళ్లందరికీ కూడా నిర్మాణ సంస్థ నుండే జీతాలు వెళతాయని అంటున్నారు. అందువలన అతను సరిగ్గా రాకపోవటంతో చిత్రీకరణకు అయ్యే ఖర్చు చాలా వృధా అవుతోందని, దీనివలన ఈ సినిమా

బడ్జెట్ విపరీతంగా పెరిగిపోతోందని కూడా పరిశ్రమలో అనుకుంటున్నారు. సంజయ్ దత్ కి అత్యధిక పారితోషికంతో పాటు, అతను హైదాబారాబాదు నుండి ముంబై, మళ్ళీ తిరుగు ప్రయాణానికి ప్రత్యేక విమానం అతని కోసమని తీసుకున్నారని, దీనివల్ల కూడా ఈ సినిమా బడ్జెట్ ఎక్కువయిందని పరిశ్రమలో ఊహాగానాలు నడుస్తున్నాయి. దర్శకుడు మారుతి కూడా సంజయ్ దత్ ఎప్పుడు చిత్రీకరణకు వస్తారా అని ఎదురుచూడటంతోటే సరిపోతోందని అనుకుంటున్నారు. ఇలా అయితే ఈ సినిమా చిత్రీకరణ ఎప్పుడు పూర్తవుతుందో కూడా నిర్వాహకులు అర్థం కాకుండా పోతోందని అంటున్నారు. ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహన్, రిద్ధి కుమార్ లు కథానాయకులుగా నటిస్తున్నట్టుగా తెలుస్తోంది. ప్రభాస్ మొదటిసారిగా ఒక హర్రర్ సినిమాలో నటిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఈ సినిమా నేపథ్యం హర్రర్ కామెడీ అని అంటున్నారు.

# తాగునీటి, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పర్యవేక్షణ





- జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఏప్రిల్ 18 :** రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి, ఖిలాషాపూర్, కుసుమబాయి తండా గ్రామ పంచాయతీల పరిధిలో గల తాగునీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేపట్టిన పనులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా వేసవి కాలం దృష్ట్యా తాగునీరు అందించే వనరులను ఆయన పరిశీలించి, సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలకు తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఇప్పటికే రూపొందించిన తాగునీరు యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.
అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను తనిఖీ చేసి, బడ్జెట్ అంచనా వ్యయానికి సంబంధించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పక్కా ప్రణాళికతో మరమ్మతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అలాగే పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, గేట్, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. ఎస్డీఎఫ్ కింద మంజూరైన మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను పర్యవేక్షించి, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈతనిఖీలో డీఈఓ రాము, రఘునాథపల్లి ఎంపిడిఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ లక్ష్మీపతి, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంగుల మార్చే కానీ పార్టీలన్నీ ప్రజావ్యతిరేకమే

# అభివృద్ధినిరోధక మతతత్వ బిజెపిని ఓడించండి...



- భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం...
- (మార్క్సిస్టు-లెనినిస్టు) ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ

**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్):** రంగుల మార్చే కానీ పార్టీలన్నీ ప్రజావ్యతిరేకమేనని, దేశంలో అభివృద్ధి నిరోధక, విదేశాంగ విధానాలు అనుసరిస్తున్న మతతత్వ బిజెపిని ఓడించి, భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న కమ్యూనిస్టు విప్లవకారులను గెలిపించాలని భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్టు-లెనినిస్టు) ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు దండా లింగయ్య, గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ ఎర్రయ్య లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా పద్ధతిలో ప్రచారం, సమస్యల పరిష్కారం కోసమే పోరాటం చేస్తామని అన్నారు. తెలంగాణాలో యుసిసిఆర్ (యం-యల్) 11 లోక్ సభ స్థానాలలో పోటీ చేస్తుందన్నారు. ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా దండా లింగయ్య, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా పడిగ ఎర్రయ్యలు పోటీ చేస్తున్నామన్నారు. గత పదేళ్ళుగా ప్రజలను పీల్చిపిప్పిచేసే తనవిధానాలతో బీజెపి ప్రజలందరినీ రెండవశ్రేణి పౌరులుగా జీవించే స్థితికి దిగజార్చిందన్నారు. మరొకవైపు తన మతోన్మాద విధానాలతో ముస్లిం ప్రజానీకాన్ని మూడవశ్రేణి పౌరులుగా దిగజార్చటానికి ఒకపద్ధతి ప్రకారం ప్రయత్నిస్తున్నదన్నారు. మిలటరీ పాలనను, సాయుధ బలగాల పాలనను మరింత బలోపేతంచేసి బిజెపి ఆయాప్రాంతాల్లో నివసిస్తున్న వివిధజాతుల ప్రజానీకాన్ని అణచివేస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశమంతటా అప్రకటిత ఎమర్జెన్సీ (అత్యవసరపరిస్థితి) పాలనను అమలులోకి తెచ్చిందన్నారు. 18వ లోక్సభకు జరుగబోతున్న ఎన్నికలలో అభివృద్ధి నిరోధక బిజెపిని ఓడించాలన్నారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో మా అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కల్తీ రామచంద్రయ్య, కల్తీ లెనిన్, నవోదయ కళాకారుడు రాము, తండూరు సంధ్య, షేక్ అక్బర్ మున్నీసా బేగం, గడ్డి వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో లీకైనా వంటగ్యాస్..



- ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ అదుపులోకి రాని మంటలు...
- ధైర్య సాహసాలతో ఇంట్లోకి వెళ్లి మంటలను ఆర్పేసిన తల్లాడ ఎస్సై కొండలరావు

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్):** తల్లాడలోని కొత్తగూడెం రోడ్ లో ఆదిత్య రైస్ మిల్ సమీపంలోని షేక్. మున్నీకు చెందిన ఇంట్లో గురువారం మధ్యాహ్నం వంటింట్లో గ్యాస్ లీక్ అయింది. గమనించిన ఇంటి యజమానులు మంటలను ఆర్పేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ మంటలు అదుపులోకి రాకపోవడంతో పాటు గ్యాస్ పేలిద్దనే భయంతో భయాందోళనలో లబోదిబోమంటున్నారు. వెంటనే ఈ విషయాన్ని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కొండలరావుకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ హుటాహుటీనా అక్కడకు చేరుకొని ఆ మంటల్లో గ్యాస్ ను అన్ లాక్ చేసి మంటలను అదుపులో వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు. గ్యాస్ పేలుతుందేమోననే భయంతో ప్రజలు, అక్కడికి వచ్చిన వారెవరు గ్యాస్ బంద్ చేసేందుకు లోపలకు వెళ్లలేదు. ఎస్సై ధైర్య సాహసాలతో ముందుకెళ్లి అక్కడున్న గ్యాస్ ను బంద్ చేసి పూర్తిగా గ్యాస్ లీక్ కాకుండా చర్యలు తీసుకున్నారు. దీంతో ఇల్లు యజమానులు ఎస్సైకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారితోపాటు స్థానికులు కూడా ఎస్సైను అభినందనలు తెలిపారు. ధైర్య సాహసాలతో ముందుకు వచ్చిన ఎస్సైకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



-
అదనపు కలెక్టర్
జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
- ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షల నిర్వహణ

**పెద్దపల్లి, , ప్రతినిధి ఏప్రిల్ -18 అక్షరం న్యూస్:** ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
గురువారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు జరిగే ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పెద్దపెల్లి జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు . మన పెద్దపల్లి జిల్లాలో ఓపెన్ 10వ తరగతి పరీక్షల నిర్వహణ కోసం 2 పరీక్ష కేంద్రాలు, ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 10వ తరగతి , ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.
పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, డిప్యూటీ తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా తనిఖీలు నిర్వహించాలని, ప్రశ్నాపత్రాల తరలింపు, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్షల సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.
ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, పెద్దపల్లి మునిసిపల్ కమిషనర్ వెంకటేష్, పోలీస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ వ్యాఖ్యలు దిగజారుడుతనానికి నిదర్శనం..

- ఖబర్దార్ బీజెపి, బీఆర్ఎస్ నాయకుల్లారా.. తక్షణమే మా పార్టీ ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలి
- జిల్లా కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాటు ఉంటదో ఉండదో అని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి గొడ్డలి పెట్టు లాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. పీకల్లోతూ కుంభకోణాల్లో ఇరుక్కున్న కేసీఆర్ అసహనంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడు. పదేపదే బిజెపి, బీఆర్ఎస్ నాయకులుకాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడటం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలనుఅవమానపరుస్తున్నట్లే.. ఖబర్దార్ బీజెపి, బీఆర్ఎస్ నాయకుల్లారా తక్షణమే భేషరతుగా మా పార్టీ ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ ఏ ఒక్కరోజు కూడా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయలేదని, అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అంబేద్కర్ కు అవమానం జరిగిందని మాట్లాడడం దీగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న దృష్ట్యా ప్రభుత్వ ఆధ్వర్యంలో మహా నాయకుల జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహించలేక పోయిందన్నారు.

## వడదెబ్బతో రైతు మృతి



**జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరంన్యూస్) ఏప్రిల్ 18 :** వడదెబ్బకు గురై ఓ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని జాఫర్ గూడెంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఏదునూరి మల్లయ్య( 72 ) ఈనెల 17న తన వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి పనులు చేస్తుండగా వడదెబ్బ తలిగి అస్వస్థత గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## వరప్రధాత షిర్డి సాయి మందిర్ వారి ఆధ్వర్యంలో 50 రోజుల పాటు మజ్జిగ వితరణ కార్యక్రమము..

- ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కుమారుడు నిఖిల్..



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్) ఖమ్మం :** గాంధీ చౌక్ ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గర వచ్చి పోయే బాటసారల కోసం మజ్జిగ స్టాల్ ను దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కుమారుడు నిఖిల్ చేతుల మీదుగా ప్రారంభించారు . అనంతరం వచ్చిన అతిధిని ఆలయం చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు వారి సతీమణి సామ్రాజ లక్ష్మి మరియు కమిటీ సభ్యులు అందరూ కలిసి శాలువతో సత్కరించి బాబా ప్రతిభను బహుకరించారు . నేటి నుండి 50 రోజులపాటు కొనసాగుతుందని పేర్కొన్నారు . ప్రతిరోజు 1200 మందికి మజ్జిగ వితరణ జరుగుతుందని అన్నారు . ఈ రోజు దాతలు వేములపల్లి వెంకటేశ్వరరావు - సామ్రాజ లక్ష్మి

## అంగన్ వాడీలలో స్కూల్ డే కార్యక్రమం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఏప్రిల్ 18:** రఘునాథపల్లి మండలం రామరాయినిబంగ్లా గ్రామంలో అంగన్వాడి స్కూల్ డే కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్ పరిధిలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్టర్ సూపర్ వైజర్ సరస్వతి హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను అభ్యసించడం జరుగుతుందని అన్నారు. దీని ద్వారా పిల్లలలో శారీరక, సామాజిక వ్యక్తిగత, మేధో వికాసం భాష అభివృద్ధి జరుగుతాయని తెలిపారు. చిన్నారులతో అంగన్వాడి కార్యక్రమాల ప్రదర్శన చేయించడం జరిగింది. తదనంతరం పిల్లల అభివృద్ధి పరిశీలన కార్డ్స్ ను తల్లులకి ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో తల్లులు, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రామిషెట్టి మనోహర్‌ను పరామర్శించిన ఆర్‌జేసి కృష్ణ




**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్):** హైదారాబాద్ లోని ఓ ప్రవేట్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి మనోహర్ ను బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ డీసీసీబీ మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం తో కలిసి గురువారం పరామర్శించా రు. ఈసందర్భంగా కృష్ణ మనోహర్ ఆరోగ్య పరిస్థితి నీ కుటుంబ సభ్యులను,వైద్యులను అడిగి తెలుసు కున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల ను కోరారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి తిరునాళ్ళ గోడ పత్రికలను ఆవిష్కరించిన

# తెలంగాణ రాష్ట్ర గవర్నర్

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 18/ అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ను ఆలయ అభివృద్ధి ప్రదాత, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు భద్రాచలంలోని ఐటిసి అతిథి గృహంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అంకమ్మ తల్లి తిరునాళ్లకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆహ్వాన గోడ పత్రికను ఆవిష్కరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ళ ఈనెల 18 అర్ధరాత్రి నుండి 23వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతుందని, ఆలయ సందర్శానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారని తెలిపారు. అనంతరం దేవాలయ ప్రాముఖ్యతను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ హనుమంతరావు, రాష్ట్ర గవర్నర్ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, ప్రముఖ ఆధ్యాత్మిక వ్యక్త దైవజ్ఞ శర్మ, భద్రాచలం రామాలయం కార్య నిర్వహణ అధికారి రమాదేవి ఉన్నారు.



# శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ పునఃనిర్మాణంకి 25,000 విరాళం

**- కోనేరుపెల్లి లోని దేవాలయం పునఃనిర్మాణంకి 25000 రూపాయల విరాళం ను అందచేసిన కాట్నపెల్లి ఎంపీటీసీ కట్టెకోల తార- కట్టెకోల లక్ష్మణ్**

**చొప్పదండి / కరీంనగర్, ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం కోనేరుపల్లి శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ పునఃనిర్మాణం నిమిత్తం కీ.శే. కట్టెకోల రాజమ్మ - చంద్రయ్య ల జ్ఞాపకార్థం వారి కుమారుడు - కోడలు కట్టెకోల లక్ష్మణ్ - తార ( ఎంపీటీసీ - కాట్నపల్లి) దంపతులు 25000/- విరాళం అందించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారిపై ఎల్లవేళల శ్రీ వేణుగోపాల స్వామి వారి కృపా కటాక్షములు ఉండాలని కోరుకున్నారు.



# నవమి ఉత్సవాలు విజయవంతం చేసిన అధికారులు అందరికీ అభినందనలు

**- సమాచార పౌర సంబంధాల దేవాదాయ కమిషనర్ హనుమంతరావు**

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఎప్రిల్ 18 /అక్షరం న్యూస్ :** భద్రాచలంలో రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతంగా నిర్వహించారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. చర్యలు చేపట్టారని, సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. మహోత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలుకు చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. స్వామివారి వేడుకలు



వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్ మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు తలంబ్రాలు ఆనవాయితీగా వస్తున్నదని, ఆ క్రమంలోనే సీతారాముల కల్యాణం రోజున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మహా పట్టాభిషేకం వేడుకలకు రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో జిల్లా యంత్రాంగం పనిచేసి వేడుకలను విజయవంతం చేశారని అన్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణం ముగిసిన తదుపరి భద్రాచలంలో 60 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు ద్వారా అలాగే ఆర్టీసీ బస్సులలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న స్వామి వారి తలంబ్రాలు కొరియర్, పోస్టల్, కార్గో ద్వారా పొందేందుకు దేవస్థానం భక్తులకు అవకాశం కల్పించారని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# రహదారికి ఇరువైపులా బోర్డులను తొలగించాలి



**- ఎంపిడివో నల్ల శ్రీవాణి**

**శంకరపట్నం/కరీంనగర్/ ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్):** శంకరపట్నం మండలం కేశవపట్నం,వరంగల్,కరీంనగర్ జాతీయ రహదారికి ఇరువైపులా దుకాణదారుల,చిరు వ్యాపారుల బోర్డులు,ఫ్లెక్సీలు ఏర్పరిచారు. గ్రామపంచాయతీ అధికారులు వారం రోజుల క్రితం సిబ్బందితో రహదారికి 50 ఫీట్ల దూరంలో బోర్డులు,ఫ్లెక్సీలు చిరు వ్యాపారుల బండ్లు తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దుకాణదారులు చిరు వ్యాపారులలో ఎలాంటి స్పందన లేకపోవడంతో గురువారం ఎంపీడీవో నల్ల శ్రీవాణి అధికారులతో వ్యాపారులకు దుకాణదారులకు కౌన్సిలింగ్ చేస్తూ మరో రెండు రోజుల్లో స్వచ్ఛందంగా తొలగించాలని,లేనియెడల శాఖపరమైన చర్యలు తీసుకొని జరిమానా విధించి, కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బషీరుద్దీన్,కేశవపట్నం పంచాయతీ కార్యదర్శి,నరసయ్య కారోబార్ సదయ్య,పోలీస్ సిబ్బంది లతీఫ్,కృష్ణ పాల్గొన్నారు.

# దయాకర్‌రెడ్డి పరామర్శలు.. ఆశీర్వాదాలు..





**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్) ఖమ్మం:** మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి గురువారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామం సమీప మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను తిలకించారు. ఖమ్మం నగరంలోని గుర్రం జగన్మోహన్ ఫంక్షన్ హాల్, మరిపెడ బంగ్లాలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్లో ఇటీవల మృతి చెందిన వనపెంటి నాగిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.





## జిల్లాకు చేరుకున్న ఇద్దరు వ్యయ ఎన్నికల పరిశీలకులు..



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్):** లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాకు కేటాయించిన ఇద్దరు వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రాలు గురువారం జిల్లాకు చేరుకున్నారు. వ్యయ పరిశీలకులకు నూతన కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ స్వాగతం పలికి పూలమొక్కలు అందించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.


## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) ఏప్రిల్ 18:** దైవచింతన తోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకోళ్ల రవి గౌడ్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మహేందర్ రెడ్డి లు అన్నారుగురువారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపిటిసి సభ్యులు పేర్న ఉషా రవి దంపతుల నేపథ్యంలో హనుమాన్ భక్తులకు భిక్ష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యువకులు మాల వేసుకోవడం చాలా అభినందనీయమని వారు అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయం కోసం నిధులు కేటాయిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కావటి ముత్యాలు యాదవ్... సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి, కోళ్ల రాజు గౌడ్, కొల్పుల నాగరాజు, లెనిన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ బీఫాం స్వీకరించిన కొప్పుల ఈశ్వర్



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 18 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంట్ బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా తెలంగాణ భవన్ లో భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫామ్ అందుకున్న కొప్పుల ఈశ్వర్ స్వీకరించారు..హాజరైన మాజీ ఎమ్మెల్యే లు దాసరి మనోహర్ రెడ్డి గారు , కోరుకంటి చందర్ , పెద్దపల్లి జెడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధుకర్, ఎమ్మెల్సీ టీ.భాను ప్రసాద్ రావు , మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, కోలేటి దామోదర్ గుప్తా, రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, చిరుమల్ల రాకేష్, గంట రాములు తదితరులున్నారు.

## శివ దాబాను ప్రారంభించిన దయాకర్ రెడ్డి..



**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్)చింతకాని :** మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివ దాబాను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్, కమర్తపు మురళీ, వెంకట కృష్ణ తదితరులు ఉన్నారు.

## భద్రాచలం ఖాకీలో అవినీతి కలకలం

**- 20,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పట్టణ ఎస్సై శ్రీనివాస్**



**భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం /ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ :** భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలో అవినీతి కలకలం రేగింది. ఒక దొంగతనం కేసులో 20,000 రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్డి హ్యాండ్ గా పట్టణ ఎస్సై శ్రీనివాస్ కానిస్టేబుల్ శంకర్ పట్టుబడ్డ సంఘటనతో ఒక్కసారిగా అలజడి రేగింది. ఈనెల 12వ తారీకున భద్రాచలం పట్టణానికి చెందిన సాయి అను వ్యక్తి తన ఇద్దరు స్నేహితులతో కలిసి పట్టణంలోని ఒక గోడంలో నాలుగు పంచదార బస్తాలు దొంగలించి ఆటోలో తరలిస్తుండగా సీసీ కెమెరాలు రికార్డు కావడంతో ఈ విషయాన్ని సిసి కెమెరాల ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్న శంకర్ పట్టణ ఎస్సై శ్రీనివాస్ కి సమాచారం ఇవ్వగా నిందితుల్ని అదుపులో తీసుకొని ఆటోని స్వాధీన పరచుకుని బైండోవర్ చేశారు. ఇట్టి కేసు లేకుండా చేసేందుకు పట్టణ ఎస్ఐ శ్రీనివాస్ శంకర్ లు కలిసి నిందితులను 20,000 రూపాయలు డిమాండ్ చేయగా వారు ఏసీపీని సంప్రదించగా వరంగల్ ఏసీబీ అధికారులు గురువారం నాడు రైడ్ చేసి రెడ్డి హ్యాండ్ గా పట్టుకొని కేసు నమోదు చేశారు.

# జగదా..నందుడి పట్టాభిషేకం



- మనసులను దోచిన మహా పట్టాభిషేక మహోత్సవం
- పట్టాభిరాముడికి పట్టు వస్త్రాలను సమర్పించిన రాష్ట్ర గవర్నర్
- భద్రాచలంలో విజయవంతంగా ముగిసిన శ్రీరామ ఉత్సవాలు...
- రామాయణ పారాయణంతో.. జయ... జయ... నాదాల మధ్య జగదా..నందుడి పట్టాభిషేక మహోత్సవం జగమంత పులకించేలా జయప్రదంగా.. సాగింది

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ :** ముక్కోటి దేవతలలో ఒక్క శ్రీరామచంద్ర స్వామి వారికి మాత్రమే కళ్యాణ వేడుక మరునాడు జరిగే మహా పట్టాభిషేక మహోత్సవం అధ్యంతం రామాయణ పారాయణంతో జయ జయ నాదాలతో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణ పట్టు వస్త్రాలు సమర్పించగా ఆగమ శాస్త్రం ప్రకారం వైష్ణవ అయ్యగార్లు భద్రాద్రి కల్యాణ రాముడికి మహా పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. సీతారాముల కళ్యాణానికి వేదికైనటువంటి మిధుల స్టేడియం లోనే శంకు, చక్ర, ధనుర్బాణాలను ధరించిన లక్ష్మణ సమేత రామయ్యకి మహా పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దాని ప్రకారమే గురువారం నాడు తెల్లవారుజామునే సుప్రభాత సేవ అనంతరం ఉత్సవమూర్తులను అలంకరించి మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా స్వామి వారిని మిధుల స్టేడియం వద్దకు తీసుకువచ్చి సింహాసనం పై వేచెంపు చేశాక ఎలాంటి ఆటంకాలు రాకుండా విశ్వక్సేన పూజ నిర్వహించారు. ఆ తర్వాత పుణ్య వాంఛనం చేసి మంత్ర జలంతో ప్రాగ్నాన్ని పూజా సామాగ్రిని సంప్రోక్షణ చేశారు.

**పట్టాభిషేక మహోత్సవానికి మూడు మండపాల ఏర్పాటు**

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవ వేదిక వద్ద పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమానికి మూడు మండపాలను ఏర్పాటు చేశారు. ఒక మండపంలో హనుమంతుడు సుగ్రీవుడు తో సహా ఎనిమిది మంది రామ పరివారం అష్టదికా?లకులను ఆవాహనం చేశారు మధ్య మండపంలో మంత్రజలంతో 500 నదులు నాలుగు సముద్ర జలాలను ఆవాహన చేశారు. మూడో మండపంలో శ్రీరాముడికి సంబంధించిన రాజముద్ర రాజదండం పాదుకలు ఉంచారు అనంతరం అష్టోత్తర సహస్ర నామార్చన సువర్ణ పుష్పార్చనలతో పూజ నిర్వహించి మండపత్రయ్య ఆరాధన నిర్వహించారు. అనంతరం పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించేందుకు వైదిక మంత్రాలతో వశిష్ఠుడు వామనుడు జాబలి కసివుడు కాత్యాయుడు గౌతముడు విధేయుడు, సుయజ్ఞుడు అని ఎనిమిది మంది మంత్రులను వేద పండితులు వరింప చేసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీరామ పారాయణానికి అనుగుణంగా శాస్త్రబద్ధంగా పట్టాభిషేక తంతుని నిర్వహించారు. భగభగ మండే భానుని లెక్కచేయకుండా రాష్ట్ర నలుమూల నుండి తరలివచ్చిన అశేష భక్త వాహిని శ్రీ రామ నామ పారాయణం చేస్తూ మాత్ర కార్యక్రమానికి కన్నులారా తిలకించారు.

**భద్రాద్రి రామయ్యకు పట్టు వస్త్రాలను సమర్పించిన రాష్ట్ర గవర్నర్**

తిరు కళ్యాణ మహోత్సవ అనంతరం అత్యంత ప్రాధాన్యతతో జరిగిన మహా పట్టాభిషేక మహోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున విచ్చేసిన గవర్నర్ సివి రాధాకృష్ణన్ శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. ఉదయం 10 గంటల సమయానికే భద్రాచల రామాలయానికి చేరుకున్న గవర్నర్ కుటుంబ సమేతంగా కార్భాలయంలోని మూలమూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలీ అవర్ ఆవరణంలో ఉన్నటువంటి లక్ష్మీ తాయారు అమ్మవారు వద్ద శాస్త్రనామ గోత్రనామ పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆంజనేయస్వామి దర్శించిన గవర్నర్ పట్టాభిషేక మహోత్సవ వేదిక అయినటువంటి మిధున స్టేడియం వద్దకు చేరుకొని స్వామివారి పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిషనర్ హనుమంతరావుతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ దేవాలయ ఈవో ఎల్ రమాదేవి తో పాటు ఉన్నతాధికారులు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వేడుకలను విజయవంతం చేశారు. సీతారాముల కళ్యాణ మహోత్సవం పట్టాభిషేక మహోత్సవాలు విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో ఉత్సవాలలో ఎటువంటి అవరోధాలు కలగకుండా దిగ్విజయంగా పూర్తి చేసిన అధికారులు అందరికీ సి.ఎస్ శాంతకుమారి అభినందనలు తెలిపారు.



## వైభవోపేతంగా శ్రీరామనవమి వేడుకల పట్ల హర్షం

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ :** శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు అత్యంత వైభవో పేతంగా జరగడం పట్ల జిల్లా కలెక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులకు ఏర్పాట్లు చేసేందుకు అధికారులకు కేటాయించిన విధులను సమన్వయంతో పూర్తి చేసి భక్తుల మన్ననలు పొందారని ఆమె తెలిపారు. ఉత్సవాలు



దిగ్విజయంగా జరుగుటలో భక్తులు ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించారని అన్నారు. మహోత్సవ వేడుకల సమాచారం ఎప్పటి కపుడు భక్తులకు అందించిన పాత్రికేయులను కలెక్టర్ అభినందించారు.


## కళ్యాణం రమణీయం..

### జనసంద్రంగా మారిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం



**శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 17 (అక్షరం న్యూస్):** శంకరపట్నం మండలం కన్నాపూర్, ధర్మారం లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ అభయాంజనేయ దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగింది. శ్రీ అభయాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామ కళ్యాణం సందర్భంగా ఆలయ పురోహితుడు మురళీకృష్ణ చారి, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు వంగల నారాయణరెడ్డి దంపతులు స్వామివారి పుస్తె మట్టెలు,పట్టు వస్త్రాలు అలాగే సిరిపురం కొండయ్య దంపతులకు స్వామి వారికీ పుస్తె మట్టెలు,పట్టు వస్త్రాలు అందజేసినారు. శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ విశిష్టత భక్తులకు తెలియజేశారు.హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగ శ్రీరామనవమి,శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవానికి ఎంతో విశిష్టత ప్రాముఖ్యత ఉందన్నారు.శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, పునర్వాసు నక్షత్రపు కర్కటక లగ్నంలో,అభిజిత్ ముహూర్తంలో త్రేతాయుగంలో జన్మించాడని తెలిపారు.14 సంవత్సరాల అరణ్యవాసం,రావణ సంహార అనంతరం శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడయ్యాడని,ఈ శుభ సంఘటన చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందని,శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగిందని,చైత్ర శుద్ధ నవమినాడు భారతీయులందరూ పరమ పవిత్రమైన రోజుగా భావించి,శ్రీ రామ నవమి వేడుకను, సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా,కనుల పండగగా, రమణీయంగా జరుపుకోవడం సాంప్రదాయంగా వస్తుందని తెలిపారు.లోక కళ్యాణం, సకల జన లోక సంరక్షణమే శ్రీరామనవమి, శ్రీ సీతారాముల పర్వదిన పరమార్ధం అన్నారు.కళ్యాణ మహోత్సవ వేడుకను తిలకించడానికి భక్తులు తరలిరావడంతో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం భక్తజనసంద్రంతో కిటకిటలాడి శ్రీరామ నామస్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మోతె భాగ్యలక్ష్మి-ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కాల్వ పాపిరెడ్డి-విజయ,తాటికొండ సదానందం, పంజాల వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ ఆడితం కుమారస్వామి, శివరామకృష్ణ భజన మండలి సభ్యులు, ఆంజనేయస్వామి మండలి సభ్యులు భక్తులు,గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో శిక్ష



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 18 /అక్షరం న్యూస్ :** చెల్లని చెక్కు కేసులో భద్రాచలం జ్యూడిషల్ మేజిస్ట్రేట్ కె. సూరిరెడ్డి తీర్పు ఇచ్చారు. ముద్దాయికి 6 నెలలు జైలు శిక్ష మరియు కంపెన్సేషన్ 4,00,000/-నాలుగు లక్షలు పిర్యాది కి చెల్లించాలి అది కూడా ఈ రోజు నుండి ఒక నెల రోజులు లోపు చెల్లించాలి లేదా మరొక నెల జైలు పెరుగుతుంది. కేసు పూర్వాపరాలు చూస్తే ముద్దాయి వరకా శ్రీనివాస్ తండ్రి అచ్చయ్య, ప్రైవేట్ ఎంప్లాయ్, నివాసం ఎటపాక అను అతను అవసరాలు నిమిత్తం లింగమర్ల శ్రీనివాసరావు , ప్రైవేట్ ఎంప్లాయ్, నివాసం భద్రాచలం అను వ్యక్తి దగ్గర డబ్బులు అక్షరాలా 400000/-నాలుగు లక్షలు చెక్కును హామీగా పెట్టి అప్పు తీసుకున్నాడు గడువు సమయం లో ముద్దాయి డబ్బులు తిరిగి చెల్లించని కారణంగా సదరు వ్యక్తి అప్పు ఇచ్చిన వారు బ్యాంక్ లో చెక్కును డిపాజిట్ చేసారు ముద్దాయి బ్యాంక్ ఖాతా లో సరిపడ డబ్బులు లేనందున చెక్కు బౌన్స్ అయింది, అప్పు ఇచ్చిన వారు తన న్యాయ వాదులు పడవల శ్రీనివాస్, పామరాజు తిరుమలరావు ద్వారా 2016 వ సంవత్సరం లో స్థానిక జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ లో ప్రైవేట్ కంప్లైంట్ వేసారు. సుధీర్ఘ విచారణ అనంతరం, సాక్షాధారాలు పరిశీలించి, నేరం రుజువు అయినందున ముద్దాయి వరకా శ్రీనివాస్ కు భద్రాచలం జ్యూడిషియల్ ప్రధమ శ్రేణి న్యాయమూర్తి శ్రీ సూరిరెడ్డి ఆరు నెలలు జైలు శిక్ష, మరియు నాలుగు లక్షలు నష్టపరిహారం విధించారు. డబ్బులు కట్టని యెడల అదనంగా మరో నెల శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారు.

## వెహికల్స్ రాంగ్ రూట్స్‌కు చెక్ పెట్టాల్సిందే...!

**- మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్**

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 18 అక్షరం ప్రతినిధి :** మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, ఎస్ఐపి నవీన్ కుమార్ సిబ్బంది ఆధ్వర్యంలో హెచ్డిఎఫ్సి బ్యాంక్ యూ టర్న్ దగ్గర రాంగ్రూట్లో వచ్చే వెహికల్స్ మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది, ఇందులో భాగంగా 10 టు వీలర్ వాహనాలు స్వాధీనం చేయడం, మియాపూర్ లాండ్ ఆర్డర్ పిఎస్ లో ఎఫ్ఆర్ చేయించడం, వివిఎన్ఆర్ కాలేజ్ దగ్గర ఎస్ఐపి మల్లేశ్వర్ సిబ్బంది ఆధ్వర్యంలో రాంగ్ రూట్లో వచ్చే వెహికల్స్ ను ఒక వాటర్ ట్యాంకర్, ఒక స్కూటీ బొలెరో వెహికల్ ను సీజ్ చేయడం, బాచుపల్లి పిఎస్ లో ఎఫైర్ చేయించడం జరిగింది. రాంగ్ రూట్ లో వచ్చి ప్రజలకు హాని కలిగే విదముగా వాహనాలను నడిపినట్లైతే చట్టపరమగ చర్యలు తీసుకోనబడుతోంది.




## దేవాదాయ కమిషనర్‌కి సత్కారం



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ :** శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న దేవాదాయ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు గారికి మెమెంటో బహుకరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిపిఆర్ఓ కార్యాలయం మరియు ఐటీడీఏ భద్రాచలం డి పి ఆర్ ఓ మరియు అదన పౌర సంబంధాల అధికారి, సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

## 21న ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి రాక

**జ్యోతి నగర్ ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఈనెల 21న ఐఎన్టీయూసీ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ మహాసభలను పురస్కరించుకొని జాతీయ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు జి సంజీవరెడ్డి గోదావరిఖనికి వస్తున్నారు. గోదావరిఖని బృందావన్ గార్డెన్ లో జరిగే ఐఎన్టియుసి మహాసభలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరవుతున్నారు ఈ మహాసభలు మినిమం వెయిట్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా ముఖ్య అతిథులుగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు శాసనసభ్యులు మక్కాన్సింగ్ విజయ రమణారావు అట్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రేమ్ సాగర్ రావు వివేక్ వినోద్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హారకర వేణుగోపాలరావు పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ హాజరవుతున్నారు.

## సివిల్ సర్వీసెస్ సాధించిన పద్మశాలి ముద్దు బిడ్డ నందాల సాయికిరణ్‌కి సన్మానం

- సివిల్ సర్వీసెస్ లో 27 వ ర్యాంక్ సాధించిన పద్మశాలి ముద్దు బిడ్డ సాయి కిరణ్‌ని సన్మానించిన చొప్పదండి పట్టణ పద్మశాలి సంఘం నాయకులు



**చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్ ):** సివిల్ సర్వీసెస్ సాధించిన పద్మశాలి ముద్దు బిడ్డ నందాల సాయికిరణ్ ని చొప్పదండి పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.నిరుపేద కుటుంబం నుండి వచ్చి బారతదేశంలోని అత్యున్నతమైన సివిల్ సర్వీసెస్ లో ర్యాంక్ సాధించి, పద్మశాలి సమాజానికి కీర్తి ప్రతిష్ఠ తెచ్చిన రామడుగు మండలం వెలిచాల గ్రామం పద్మశాలి ముద్దు బిడ్డ నందాల సాయికిరణ్ సివిల్ సర్వీసెస్ లో 27వ ర్యాంక్ సాదించినందుకు గాను చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం అద్యక్షులు దండె రాజయ్య అద్వర్యంలో నందాల సాయికిరణ్ గారిని ఘనంగా సన్మానించినారు. ఇట్టి కార్యక్రమంలో పాలకవర్గ కమిటి సభ్యులు, పవర్ లూం మండల అద్యక్షులు ఎన్నం మునిందర్, పట్టణ పద్మశాలి సంఘం కోశాధికారి దండె లింగన్న, పవర్ లూం సంఘం గౌరవ అద్యక్షులు ఎలిగేటి శ్రీనివాస్, పట్టణ పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి దూస రాము, దండె సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609